RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 65 పేజీలు: 08 బుధవారం 20 ఆగస్టు 2025

# కేంద్ర మంత్రులు మోదీ భజనలో బిజీ

## మోదీ అంటే భయమా! భక్తా!



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర రైతాంగానికి అవసరం మేరకు.. యూరియా సరఫరా చేయకుండా.. నిర్లక్ష్య, వివక్ష పూరిత వైఖరి ప్రదర్శిస్తోన్న మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని, మోసపూరిత వైఖరిని ఎండగడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో గొంతు కలిపి పార్లమెంట్ వేదికగా తెలంగాణ రైతుల పక్షాన నిలిచిన శ్రీమతి ప్రియాంక గాంధీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే రాష్ట్ర రైతాంగ అవసరాల మేరకు యూరియా సరఫరా చేయాలని, మేం లేఖల రూపంలో, విజ్ఞప్తుల రూపంలో పదే పదే కోరినా కేంద్రం స్పందించకపోవడం దారుణం అంటూ పేర్కొన్నారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోదీ భజనలో బిజీగా ఉన్నారని మంది పడ్డారు. మన రైతుల కోసం మోదీ సర్కారు పై వత్తిడి తెచ్చేందుకు మాతో కలిసి రావాల్సిన బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో పత్తా లేరని రాసుకొచ్చారు. అంతేకాకుండా గల్లీలో లొల్లి చేయడానికి ఉత్సాహం చూపే వాళ్లు, ఢిల్లీలో మోదీని ప్రశ్నించడానికి ఎందుకు భయపడుతున్నారు!? అంటూ ప్రశ్నించారు. మోదీ అంటే భయమా! భక్తా!? అంటూ ట్వీట్ లో పేర్కొన్నారు.

# స్టాలిన్‌ను మళ్లీ సీఎం కానివ్వను



ప్రజా గొంతుక డెస్క్ శశికళ మళ్లీ రాజకీయ వేదికపైకి వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వంపై ఆమె తీవ్రమైన విమర్శలు గుప్పించారు.శశికళ మాట్లాడుతూ, 'రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే పార్టీని గెలిపించనివ్వను. స్టాలిన్ మరోసారి అధికారంలోకి రావడం అసాధ్యం. తమిళ ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు చూస్తే రాత్రిళ్లు నాకే నిద్ర పట్టడం లేదు. జయలలిత గారి హయాంలో మేము అందించిన పాలనను ప్రజలు మరచిపోలేదు. ఆ పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండూ కలిసివచ్చాయి. కానీ నేటి పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు' అని వ్యాఖ్యానించారు శశికళ.

# మార్వాడీలను ఉరికించి కొడతాం..

ప్రజా గొంతుక డెస్క్ గతంలో తెలంగాణను ఆంధ్రా పాలకులు దోచుకుంటే.. ఇప్పుడు గుజరాత్, రాజస్థానీ మార్వాడీలు దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాపారలను దెబ్బతీస్తూ గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించి అరాచకం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అరాచకాలు ఇక సహించేది లేదని తెలంగాణ నుంచి ఉరికించి కొడుతామని హెచ్చరించారు. గతంలో ఆంధ్రా పెత్తందారులను తరిమికొట్టిన చరిత్ర తెలంగాణ వాదులకు ఉందని అది మార్వాడీలు గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు




# పద్ధతి కాదుబండి సంజయ్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణకు రావాల్సిన యూరియా వాటానుతక్షణమే కేంద్రం నుంచి తీసుకొచ్చే బాధ్యత బండి సంజయ్‌దే అన్నారు. కాంగ్రెస్ మీద అక్కసుతోనే రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వట్లేదని ఆరోపణలు చేశారు. యూరియా కోసం ఇక్కడ రైతులు ఆందోళన చేస్తుంటే కిషన్ రెడ్డి ఢిల్లీలో నిద్రపోతున్నాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి ఇది మంచి పద్ధతి కాదని అన్నారు





# ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు వ్యక్తి

ప్రజా గొంతుక డెస్క్ ఇండీ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు వ్యక్తి, మాజీ జడ్జీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ఎంపిక చేసింది.సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశామని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం. ఉస్మానియా యూనివర్సిటీలో చదివిన సుదర్శన్ రెడ్డి.. నాలుగేళ్ల పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఎన్డీఏ కూటమి తమిళనాడు వ్యక్తిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టగా.. ఇండియా కూటమి దక్షిణాదికి చెందిన తెలంగాణ వ్యక్తిని పోటీగా దింపింది. ఇప్పుడు రాధాకృష్ణన్-సుదర్శన్‌రెడ్డి మధ్య పోటీ నెలకొంది.




# ఈసీపై ప్రతిపక్షాల నిరసన..

ప్రజా గొంతుక డెస్క్ కూటమి పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘంపై పోరును తీవ్రం చేశాయి. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్ రాష్ట్రంలో "ఓటర్ అధికార్ యాత్ర" చేపట్టిన విషయం తెలిసిందే.విపక్ష ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో నిరసనకు దిగాయి. సీఈసీ జ్ఞానేష్ కుమార్, మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ఫొటోలు, "ఓటు చోర్", "సైలెంట్ ఇన్విజిబుల్ రిగ్గింగ్" అని రాసి ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించారు.




# కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు

ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం నియమించిన కమిషన్ ఇటీవల ఇచ్చిన నివేదిక విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టును కేసీఆర్ హైకోర్టులో సవాల్ చేశారు.కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ అంతా తప్పుల తడక అని ఆరోపిస్తూ కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ ఘోష్ నివేదికను సవాల్ చేస్తూ కేసీఆర్తో పాటు మాజీ మంత్రి హరీష్రావు.. రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 20 ఆగస్టు 2025

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



ప్రజాగొంతుక ( పాపన్నపేట ఆగస్టు 19)పాపన్నపేట మండల ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమాన్ దగ్గర ఉన్న శ్రీదివ్య స్టూడియో వద్ద 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పాపన్న పేటలో ఉన్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లూయిస్ జాకెస్ మండే డాగురే ఫోటోకు పూలమాల సమర్పించి ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో పాపన్నపేట ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు నర్సాగౌడ్ ఉపాధ్యక్షుడు పుర్ర శ్రీకాంత్, దాసరి శ్రీకాంత్, శ్రీనివాస్, రాములు, మరియు పాపన్నపేట ఫోటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ..బార్ అసోసియేషన్ అధ్యక్షులు

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 19నల్లగొండ జిల్లా:నిడమనూరు మండల కేంద్రం...బాలాజీ ఫంక్షన్ హాల్ లో రాత్రి జరిగిన....నిడమనూర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి. శ్రీమతి.టి. స్వప్న కుమార్తె, చిన్నారిసహస్ర మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించిననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు. నిడమనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు.యం.సి కోటిరెడ్డిఎమ్మెల్సీతో పాటుఏజిపి ఉన్నం చిన్న వీరయ్య,మిర్యాలగూడ ఏ జి పి గోదాల వెంకట్ రెడ్డి,మిర్యాలగూడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మాజీ ఏజీపిలు ఉన్నం సత్యనారాయణ,పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్, సీనియర్ న్యాయవాదులు...ముప్వ అరుణ్ కుమార్,రఘు రామారావు,బి.చంద్ర శేఖర్ రెడ్డి,వై. చంద్ర శేఖర్ రెడ్డి,బి.ఎస్.ఎన్ రాజు,బొల్లం శ్రీనివాస్ యాదవ్,వెంకన్న నాయక్, అబ్దుల్ హలీం, కె.శ్రీనివాస్ రెడ్డి,రాము,మేఘా రెడ్డి,కోటేశ్వర్ రెడ్డి,నాగరాజు యాదవ్,మాయకోటి వినోద్,గజ్జెల జనార్దన్ రెడ్డి, ఆంగోతు భగవాన్ నాయక్, చెన్ను సుందర్ రెడ్డి,బైరం రవి (జార్జి రవి),నడ్డి బాలరాజు యాదవ్,మహిళ న్యాయవాదులు,ఆంగోతు లలిత,కత్తి స్వర్ణలత,కత్తి వాణి,దుగ్గేపల్లి రవి, మట్టయ్య,మరియు,తదితరులు పాల్గొన్నారు.

## సందీప్ కుమార్ కలకుర్తికి ప్రతిష్టాత్మక డా.బి.ఆర్.అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు

హైదరాబాద్ ఆగస్టు 19 ( ప్రజా గొంతుక )సామాజిక సేవలో విశేష కృషి చేసి పేద




వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న సందీప్ కుమార్ కలకుర్తి కి డా. బి.ఆర్. అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు లభించింది.ఈ అవార్డు కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఆఫ్ టోలోసా %-%మెక్సికో, ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్స్ అకాడమీ %-% యూకే లిమిటెడ్ నిర్వహించాయి.2025 ఆగస్టు 17న మహారాష్ట్రలోని సోలాపూర్‌లో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు,సామాజిక నాయకులు పాల్గొన్నారు. సమాజ సేవలో నిరంతరం కృషి చేస్తున్నందుకు యూనివర్సిటీ ప్రత్యేక సిఫారసు మేరకు ఈ అవార్డు శ్రీ కలకుర్తి కి ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన సందీప్ కుమార్ కలకుర్తి ఈ అవార్డును తన సమాజానికి అంకితం చేస్తూ, తన ప్రయాణంలో తోడ్పడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ అంతర్జాతీయ గుర్తింపు డా. బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, న్యాయం సాధికారత స్ఫూర్తికి నిలువుటద్దమని పేర్కొన్నారు.

## మంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):తెలంగాణ రాష్ట్ర దేవాదాయ,అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా,కొండా దంపతుల ప్రియ శిష్యుడు,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మడిపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు కేరళలోని శబరిమల శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఆరాధనతో అర్చన,అభిషేకాలు ఘనంగా జరిగాయి.మంత్రి ఆరోగ్యం,ఆయురారోగ్యం,సుసంపన్నం కోసం ప్రత్యేక హోమములు,ప్రార్థనలు నిర్వహించామని మడిపల్లి కృష్ణ గౌడ్ తెలిపారు.మంత్రి ప్రజల కోసం మరింత శ్రేయస్సు సాధించాలని,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మరిన్ని సేవలు అందించాలని స్వామివారి కృప లభించాలని మిత్రులతో కలిసి ప్రార్థనలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు

# ఎంపీ ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు బీసీ సంఘాల మద్దతు

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 19 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం లో జనాభా



లెక్కలకు అనుగుణంగా బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేంతవరకు ఆందోళనలు కొనసాగిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య స్పష్టం చేశారు. విద్యానగర్ లోని బీసీ భవన్ ఆయన మాట్లాడుతూ 42 శాతం కోటతోనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. బీసీ కోట అమలు కోరుతూ ఈనెల 25వ తేదీన సత్యాగ్రహ దీక్ష చేపడతానని ప్రకటించారు. బడుగులను ఏకం చేసి రాజ్యాంగ హక్కులు సాధించడానికి చేస్తున్న ఈ దీక్షకు రాష్ట్రంలోని నలుమూలల బీసీ సంఘాల నాయకులు తరాలి రావాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆల్ ఇండియా ఓబీసీ పీపుల్స్ ఫెరిడేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా సుతారి రాజేందర్ జిల్లాలోని మల్లాపూర్ మండల బీసీ సంఘం అధ్యక్షులు ఎనగందుల రమేష్ కు సత్యాగ్రహ దీక్షకు మల్లాపూర్ మండల బీసీ నాయకులు అందరూ తరలిరావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సుతారి రాజేందర్ ఒక సంయుక్త ప్రకటన చేస్తూ 50 ఏళ్ల నుంచి ఆర్ కృష్ణయ్య చేస్తున్న పోరాటాల ఫలితంగానే వేలాది హాస్టల్లో వందలాది గురుకుల పాఠశాలలు మంజూరు జరిగిందన్నారు. లక్షల మందికి స్కాలర్ షిప్ వచ్చాయని ఫీజు రీయింబర్స్ పథకం వల్ల బీసీలు ఉన్నత చదువులు చదవగలుగుతున్నారని గుర్తు చేశారు. 42వ శాతం కోట కోసం 25వ తేదీన తలపెట్టిన సత్యాగ్రహ దీక్షకు బీసీలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ పీపుల్స్ ఫెరిడేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా.సుతారి రాజేందర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం మల్లాపూర్ మండల అధ్యక్షులు ఎనగందుల రమేష,మాజీ సర్పంచ్ లు మైదాసు శ్రీనివాస్, మామిడాల గంగాధర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు అడ్డగట్టు రాజేశం, మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్, రజక సంఘం యువ నాయకులు కలకోట రాజు, యాదవ సంఘం నాయకులు బీసు గంగారెడ్డి, బీసీ సంఘం యువ నాయకులు గాజుల రంజిత్,కామని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా షాప్‌లో గుట్కా ప్యాకెట్లు స్వాధీనం



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలోని మల్లక్‌పల్లి గ్రామంలో గుట్కా విక్రయాలు జరుగుతున్నాయని వచ్చిన నమ్మదగిన సమాచారంపై పోలీసులు దాడి చేశారు కిరాణా వ్యాపారి మూడే సోమనాదం (తండ్రి వెంకట నారాయణ) షాపును తనిఖీ చేయగా సుమారు ?24,000 విలువైన అంబర్ గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారుఈ సందర్భంగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై జానీ పాషా తెలిపారు.గుట్కా పట్టుకోవడంలో పిఎస్ సిబ్బంది బిక్షపతి,కుమారస్వామి,రాములు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల ఔదార్యం




ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు 1978%-79 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు కలిసి పాఠశాలకు ఆరున్నర అడుగుల స్టీల్ బీరువాను బహూకరించారు.47 ఏళ్ల క్రితం తాము చదువుకున్న ఈ విద్యాసంస్థను సందర్శిస్తూ,విద్యార్థి దశలో గడిపిన రోజులను, గురువులను,స్నేహితులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుదర్శన్ రెడ్డి, రమేష్,దయాకర్,సామిల్,జయప్రకాశ్,ఈశ్వర్, రామమూర్తి,శనగం,బుచ్చిమల్లు,చింత శోభ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్,ఉపాధ్యాయులు కవిత,సురేష్,కిరణ్మయి,రామకృష్ణ,ప్రసన్న రమ్య తోపాటు ప్రస్తుత విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

## రైతు నేస్త కార్యక్రమం.



ప్రజాగొంతుక./రామారెడ్డి కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా. రామారెడ్డి మండలం. అన్నారం గ్రామంలో మంగళవారం మండలంలోని రైతు అన్నారం వేదికలో రైతు నేస్తం కార్యక్రమం కి విచ్చేసిన రైతు సోదరులకు పురుగుమందులు షిలింద్రనాశకాలు వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నానో యూరియా వాడటం వల్ల జరిగే ప్రయోజనాలను గురించి వ్యవసాయ విస్తరణ అధికారి జి శ్రీనివాస్ వివరించడం జరిగింది. నానో యూరియా వాడకం వల్ల రైతులు ఖర్చు తగ్గించడం దిగుబడి పెంచుకోవడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చని, 500 %ఎశ్రీ% బాటిల్ 45 కేజీల సాంప్రదాయ బస్తాకు సమానం దీనిని వాడడం వలన 8 శాతం దిగుబడి పెరిగే అవకాశం ఉందని, 20 నుంచి 25 లీటర్ల ట్యాంకుకు మూడు నుంచి నాలుగు క్యాపుల నానో యూరియా కలిపి పిచికారి చేసుకోవాలి.వరి,మొక్కజొన్న ,పత్తి పంటలలో రెండవ మూడవ దఫాలలో పై పాటుగా వేసే యూరియాని ఈ నానో యూరియా పూర్తిగా భర్తీ చేయగలదు మరియు ఈ నానో యూరియా పురుగుమందులతో కలిపి డ్రోన్ల ద్వారా పిచికారి చేసుకోవచ్చు. ఇది రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుంది దీని వలన రవాణా మరియు నిలువ ఖర్చులు కూడా ఆదా చేసుకోవచ్చని వ్యవసాయ అధికారి సూచించడం జరిగింది.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు19//రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయని,వాగులు,కాలువలు,దాటే ప్రయత్నం చేయరాదని ఆయన ప్రజలకు సూచించారు. ఈ నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో శిథిలావస్తలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వా రు గ్రామపంచాయతీ కార్యాలయంలోనూ,లేదా సంఘ భవనాలలో నో పునరావాసం పొందాలని తెలిపారు.ఏదైనా సమస్యలు ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను సలహాలను తీసుకోవాలని తెలిపారు.ఇంకా రెండుమూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అయనకోరారు. ఏ గ్రామంలో నైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు వెంటనే స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు

## బీసీ వెల్ఫేర్ స్కూల్, కాలేజీ ఆకస్మిక తనికీచేసిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా




మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 19 ( ప్రజా గొంతుక ) విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు.మంగళవారం కీసర మండలం అంకిరెడ్డి పల్లిలో ఉప్పల్, కుత్బుల్లాపూర్ లకు నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించి, వంట పదార్థాలపై ఎలాంటి పురుగులు, దోమలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మూతలు ఉంచాలని, భోజనం పూర్తి నాణ్యతగా వండి వడ్డించాలని, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య లోపం, ఆహారం కలుషితం వంటి కారణాలవల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకూడదని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అంతేకాక పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయులను ఆదేశించారు. స్కూల్, కాలేజీ స్ట్రెంత్ ఎంత మంది విద్యార్థులున్నారని, బిల్డింగ్ అద్దె ఎంత చెల్లిస్తున్నారని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులలో తిరిగి విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు తెలిపారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%శీ%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం స్టోర్ లోని వంట సామాగ్రిని పరిశీలించి ఎక్స్పైరీ డేట్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో ప్రిన్సిపల్ రాజమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు శంభునిపేట జంక్షన్ లో 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మాట్లాడుతూ...మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా వరంగల్ తూర్పు అభివృద్ధి పథకంలో ముందుకు దూసుకుపోతు ప్రతి పథకం పేద గడపకు అందజేయడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రగతి పథంలో ముందు నడిపించిన కొండా సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మంతెన సునీత,గుంగోల్ల సాంబయ్య,శృతి,యాకూబ్,వడ్లకొండ జగన్నాథం,మెలమల సత్యనారాయణ,రుక్మనాచారి,బెనర్జీ,మాదాసి రాములు,మాచర్ల సాంబయ్య,ప్రమోద్,మీశోక్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ వేడుకలు

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి/సదాశివనగర్. కరుణాకర్ కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా సదాశివనగర్ మండల యూనియన్ సభ్యులు ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె కి కొబ్బరికాయ కొట్టి పూలమాలయ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు లడ్డు ప్రధాన కార్యదర్శి రాజు కోశాధికారి శ్రీకాంత్ మాజీ అధ్యక్షులు దీకొండ శ్రీధర్ సాయిబాబా వేణు శ్రీకాంత్ రెడ్డి ప్రశాంత్ వంశీ రవితేజ సాయి పాల్గొన్నారు

## 50 కేజీల బియ్యం,ఆర్థిక సహాయం అందజేత




ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన వల్లందాస్ యాకయ్య ఆరు రోజుల కిందట మరణించడం జరిగింది.వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న మహాజన జర్నలిస్టు ఫోరం ఎంజేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ బాబు వారి కుటుంబానికి 50 కేజీ బియ్యం ఖర్చులకు 2000 రూపాయలు పర్వతగిరి సీఐ బూర రాజగోపాల్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా తమ సమయాన్ని కార్యక్రమానికి కేటాయించినందుకుగాను సిఐ బూర రాజగోపాల్ కి జిల్లా రమేష్ బాబు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వళ్ళందాస్.అభినయ్,వళ్ళందాస్ రాజు,అరవిందు,వళ్ళందాస్ రంగయ్య,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం



ఊర్కొండ, ఆగస్టు 19(ప్రజా గొంతుక)"రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. ఎవరూ ఆకలితో ఉండని ప్రజా ప్రభుత్వాన్ని నిర్మిస్తున్నాం" అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు.ఊర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "రేషన్ కార్డు కేవలం పత్రం కాదుకుటుంబానికి ఇది భరోసా. భవిష్యత్తుకు ఆర్థిక బలం. మా ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ న్యాయం జరుగుతోంది. గత బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డూ మంజూరు కాలేదు. కానీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హుడికి లబ్ధి చేరుతోంది" అని ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా ఊర్కొండ మండలానికి 163 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, 1619 పాత కార్డుల ఆడిషన్స్ పూర్తయ్యాయని వివరించారు. అదేవిధంగా గుడియాన్ పల్లి, మాదారం గ్రామాలకు రూ.12 లక్షలతో అంగన్వాడి భవనాలు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై ప్రైవేట్ సర్వే చేయాలని ఆదేశించారు. మండలానికి పెద్దఎత్తున నిధులు తీసుకొస్తాం" అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నరు.



## మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా అర్చన,అభిషేకం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు కొత్తవాడ 23వ డివిజన్ లో శ్రీ భక్త మార్కండేయ స్వామి గుడిలో అటవీ,దేవాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు సందర్భంగా మార్కండేయ స్వామి సన్నిధిలో అర్చన,అభిషేకం చేసిన చిప్ప వెంకటేశ్వర్లు నేత 23 వ డివిజన్ కాంటెస్ట్ డ్ కార్పొరేటర్,టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 23 వ డివిజన్ అధ్యక్షులు దామెర రాజ్ కమల్,12 వ డివిజన్ అధ్యక్షులు బాసాని కరుణాకర్,బొల్లు సతీష్,నంబి మురళి,దేవర రాము,మామిడాల నరేష్,దాసరి రాజశేఖర్,ఈగ శ్రీధర్,ఆడెపు రాహుల్,దొంతుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ బ్రిడ్జ్ కి పోటెత్తిన వరద

### పరిశీలించినఎల్లాపూర్ కార్యదర్శి నవీన్



ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 19)మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మరియు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా సింగూరు నుండి భారీగా వరద నీరు వస్తున్నందున మరియు అధిక వర్షాలు కురుస్తున్నందున ఎల్లాపూర్ బ్రిడ్జి పై నుండి వరదనీరు వెళ్లే అవకాశం ఉన్నందున ఎల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి రెండు మూడు గంటలకు ఒకసారి ఎల్లాపూర్ బ్రిడ్జి కి పోటెత్తుతున్న వరద నీటిని పర్యవేక్షించడం జరిగినది. అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ఎల్లాపూర్ బ్రిడ్జి పైన నిలువ ఉన్న నీటిని కిందికి వెళ్ళేటట్లు చర్యలు చేపట్టడం జరిగినది.

## పెద్ద షాపూర్ తాండాలో ప్రభుత్వ భూములపై కబ్జాలు



శంషాబాద్.ప్రజా గొంతుక : శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూముల పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.ఇందిరమ్మ కాలనీ పేరుతో ఈ ప్రాంతం ప్రచారంలో ఉన్నప్పటికీ వాస్తవానికి ఇక్కడ ఎలాంటి ప్లాట్లు లేవని, ఖాళీగా ఉన్న భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామానికి సంబంధం లేని వ్యక్తులు వచ్చి ప్రభుత్వ భూములపై కబ్జాలు చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ప్రజా ఆస్తిని అక్రమంగా దోచుకుంటున్న వారిపై రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు..? లేక మౌనం వహిస్తారా..?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ప్రజలు ప్రభుత్వ భూములను కాపాడాలని, ఈ విషయంలో అధికారులు వెంటనే స్పష్టతనిచ్చి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేత



కుత్బుల్లాపూర్ ఆగస్టు 19 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించి మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఏంటీఆర్ నగర్ వాసులు కుర్వ రంగన్నకి రూ.36,500/-, 130 డివిజన్ సూరారం కాలనీ వాసులు ఆకుల డానియల్కి రూ.25,000/-, 125 డివిజన్ గాజులరామారం వసూలు పి.నాగేష్ కి రూ.37,500/-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి కొండ సురేఖ పుట్టినరోజు వేడుకలు

ప్రజాగొంతుక/ వరంగల్/ ఆగస్టు /19తెలంగాణ రాష్ట్ర దేవాదాయ %డ%అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు శ్రీమతి శ్రీ కొండా సురేఖ జన్మదినం పురస్కరించుకొని కొండ దంపతుల ప్రియ శిష్యుడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ 0%దీజ% సెల్ స్టేట్ కోఆర్డినేటర్ మడిపల్లి కృష్ణ గౌడ్ శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, దేవాలయ వేద పండితులచే అర్చన అభిషేకలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు కొండా దంపతులకు ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నారు, రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి మా ప్రియ నేత కొండా మురళి గారికి ఎమ్మెల్సీ పదవి రావాలని స్వామివారిని వేడుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## రైతులకు తప్పని యూరియా తిప్పలు

### వ్యవసాయ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు 19//మండలంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతులు వ్యవసా యం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కాని రైతులకు మాత్రం సమయానికి యూరియా అందకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే మండలానికి 1500 వందల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది, 500 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిందిగా అధికారులు వెల్లడిస్తున్నారు. మండలంలో ఏ ఒక్క ఫర్టిలైజర్ షాపుల్లో కానీ , సొసైటీ లోకాన్ని యూరియా లేకపోవడంతో రైతులు పంటలు ఎలా పండిస్తామని వ్యవసాయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండలానికి రావాల్సిన యూరియా సరఫరాలో వ్యవసాయ అధికారులు రైతులకు అందించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఆధార్ కార్డు పై ఒక్క యూరియా బస్తా ఇచ్చి బయటికి నెట్టేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన యూరియా పక్కదారిన పడుతుందని రైతులు బహిరంగ ఆరోపణ చేస్తున్నారు. ఒకపక్క వర్షాలు పడుతున్న తమ పంటలు సమృద్ధిగా పండుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నా రైతులకు మాత్రం వ్యవసాయ అధికారులు యూరియా సరఫరా చేయడం లేదని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని యూరియా లేకపోవడంతో వ్యవసాయ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుందని పలువురు అంటున్నారు.సమృద్ధిగా వర్షాలు కురుస్తున్న ముందు జాగ్రత్త తీసుకోకపోవడం లో వ్యవసాయ అధికారుల తప్పిదం వల్ల హత్నూర మండలానికి చెందిన రైతులకు యూరియా దొరకపోవడం ఒక శాపంగా మారిందన్నారు.

### వ్యవసాయ అధికారి శ్రీనివాస్ వివరణ అడగగా .

యూరియా వాస్తవంగా మండలంలో ఏ ఒక్క షాపులో కూడా లేదు. యూరియా రావడానికి సమయం పడుతుంది. అని సమాధానం చెప్పి మాట దాటవేశారు.

## రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహసీల్దార్, సర్వేయర్



ప్రజా గొంతుక :రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో లంచం కేసు బయటపడింది. భూ రికార్డుల్లో తప్పులను సవరించేందుకు, తన అమ్మమ్మకు చెందిన భూమిని నమోదు చేసేందుకు వచ్చిన వ్యక్తి వద్ద రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ చింతకింది లలిత, సర్వేయర్ కోట రవిలు ఏసీబీ బారిన పడ్డారు.బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దర్యాప్తు చేపట్టి, రూ.50 వేల లంచం తీసుకుంటుండగా వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## విద్యార్థుల సృజనాత్మకు అద్దం




ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 19/ కొత్తగూడెం మండలంలోని హనుమాన్ బస్తి పాఠశాలలో ఈరోజు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టి.ఎల్.ఎం.) ప్రదర్శన ఘనంగా జరిగింది. ఈ ప్రదర్శనలో కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి తయారు చేసిన మెటీరియల్ అందరినీ ఆకట్టుకుంది.మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ మాట్లాడుతూ, టి.ఎల్.ఎం. ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని, పాఠాలు సులభంగా అర్థమై ఎక్కువ కాలం గుర్తుంటాయని అన్నారు. ఉత్తమంగా ఎంపికైన మెటీరియల్‌ను జిల్లా స్థాయి ప్రదర్శనకు పంపుతామని తెలిపారు. పాఠాలు చెప్పడం ఒక గొప్ప కళ అని, సమర్థవంతంగా మరియు అర్థవంతంగా బోధించే ఉపాధ్యాయులను విద్యార్థులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఎంఈఓ తెలిపారు. ఈ ప్రదర్శన విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఒక వేదికగా నిలిచింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 20 ఆగస్టు 2025



## యూనిఫామ్స్ తయారీ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్ ఆగస్టు 19:-నారాయణపేట జిల్లా కోయిలకొండ మండల కేంద్రంలో నాబార్డ్ వారి సహకారంతో మైక్రో ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ క్రింద కోయిలకొండ మండలంలోని ఔత్సహిక మహిళలకు మగ పిల్లల యూనిఫామ్స్ కుట్టుట మరియు రెడీమేడ్ డ్రెస్సుల తయారి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన చిట్టెంపర్ణిక రెడ్డి అనంతరం నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో స్వయం వృత్తి పని చేసుకొని భావితరాలకు బాట చూపించాలని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ..

## ఆరెగూడెం వాసికి ఓయు డాక్టరేట్...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు. నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన పులకరం విష్ణు మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరెట్ పట్టా పొందాడు. అంజయ్య - అంజమ్మ దంపతుల కుమారుడైన విష్ణుకి ప్రొఫెసర్ నర్సింగ్ రావు పర్యవేక్షణలో జియోలాజికల్,జియోఫిజికల్ అండ్ జియోకెమికల్ స్టడీస్ ఎవాల్యూయేట్ గ్రౌండ్ వాటర్ ప్రాస్పెక్ట్స్ ఇన్ అండ్ అరౌండ్ అవుటర్ రింగ్ రోడ్,గ్రేటర్ హైదరాబాద్,తెలంగాణ స్టేట్, ఇండియా అనే అంశంపై పరిశోధనలు చేసి గ్రంథాన్ని సమర్పించినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటి డెకరేట్ అవార్డును ప్రకటించింది. ఆయన విధ్యాభ్యాసం కొప్పోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించాలన్న పట్టుదలతో ఇంటర్,డిగ్రీ పూర్తిచేసి ఎమ్మెస్సి మరియు పిహెచ్డి జియాలజి డిపార్ట్మెంట్ ఉస్మానియా




యూనివర్సిటీలో పూర్తి చేసారు. భూగర్భశాస్త్రం మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న ఆసక్తి ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటి నుండి డాక్టరేట్ పట్టాను అందుకునేలా చేసిందని ఆయన అన్నారు. అదేవిధంగా స్వతహాగా 'జియో జల్ జీవన్' అనే సంస్థను అతను స్థాపించాడు. ఈ సంస్థ ద్వార వాటర్ షెడ్ లక్షణాలు,నీటి నిర్వాహణ ప్రణాళికలు, భూగర్భజల స్థాయిలను పెంచడానికి ఆదర్శవంతమైన రీచార్జ్ ప్రణాళికలు మరియు బావులు లేదా బోరు బావులు తవ్వడానికి అనువైన ప్రదేశాలను సూచించడం అనేది ఈ సంస్థ ద్వారా చేస్తున్నట్లు ఆయన అన్నారు. డాక్టరేట్ పట్టా పొందిన విష్ణును ప్రొఫెసర్లు,మిత్రులు,గ్రామస్తులు అభినందించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్, ఓ, సి. పేద ప్రజలకు వరంలాంటిది.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): అనారోగ్యం తో బాధపడుతున్న ఆంబోతు బల్పం కు 3,50,000. ల ఎల్, ఓ ,సి . ని అందచేసిన నల్గొండ జిల్లా మాజీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డిమర్రిగూడ మండలం ఖుదబక్షపల్లి గ్రామ పరిధిలో ఉన్న సాయిబండ తాండకు చెందిన ఆంబోతు బల్పం అనారోగ్యం తో బాధ పడుతుండటం తో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో మెరుగైన వైద్యం కోసం చేరినాడు ఈ సందర్భంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో 3,50,000. (మూడు లక్షల యాభై వేలు ) మంజూరు అయిన ఎల్, ఓ ,సి . ని నల్గొండ జిల్లా మాజీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి చేతుల మీదుగా బాధితునికి అందచేశారు . ఈ కార్యక్రమం లో పందుల పాండు గౌడ్, సురేష్, ఆంబోతు హనుమంత్ మరియు తదితరులు ఉన్నారు.




## మొదటి ర్యాంకు విద్యార్థులకు బహుమతి విరాళం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలందామెర భీమనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పదవ తరగతిలో మన పాఠశాల ఫస్ట్ వచ్చిన వారికి 10000 రూపాయలను బహుమతిగా ఇస్తానని భీమనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొడ్డేటి లక్ష్మి నరసింహ గారు చెప్పడం జరిగింది. చెప్పిన విధంగానె 10వ తరగతిలో పాఠశాల ఫస్ట్ వచ్చిన విద్యార్థి జిల్లా భవాని గారికి 10 వేల రూపాయల చెక్కు గోడ్డేటి లక్ష్మీ నరసింహ గారు ఉపాధ్యాయుల బృందంలో కలిసి మంగళవారం ఇచ్చిన మాట ప్రకారం 10000 రూపాయలు బహుమతిగా ఇచ్చిన గోడ్డేటి లక్ష్మీనరసింహగారికి విద్యార్థిని తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు జిల్లా శంకర్ , ఎలుగపల్లి లింగయ్య, చెక్క సురేష్, గోడ్డేటి మధు, ఎలుగపల్లి నరసింహ ,గొడ్డేటి ప్రవీణ్ ,గోడ్డేటి శివ ,కర్నాటి శివ, తాటికొండ శివ,తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్ట్ కొట్టుకపోయిందన్న సన్నాసులు వచ్చి చూడండి డాక్టర్ రాజా రమేష్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అతిపెద్ద మల్టీ లెవెల్ స్టోరేజ్ కాలేశ్వరం ప్రాజెక్ట్ ను కడితే, కేవలం ఓట్ల కోసం కేసీఆర్ ని బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేయాలని ఒక దురాలోచనతో కాలేశ్వరం ప్రాజెక్ట్ కొట్టుకుపోయిందని, లక్ష కోట్ల అవినీతి జరిగిందని గల్లీ నుండి ఢిల్లీ పెద్దల దాకా కాంగ్రెస్ నాయకులు అవగాహన రాహిత్యంగా అబద్ధాలు చెబుతూ ఓట్లు దండుకొని ఆ అబద్దాలని నిజం చేయాలనే దురుద్దేశంతో కుంగిన రెండు ఫిల్లర్స్ కు మరమ్మతులు చేయకుండా, రైతుల ఆత్మహత్యలకు కారణమైన ఈ సోయిలేని కాంగ్రెస్ సన్నాసులను తీసుకొచ్చి కాలేశ్వరం ప్రాజెక్ట్ యొక్క మూడు బ్యారేజ్ లను చూపిస్తే తప్ప ప్రాజెక్ట్ గొప్పతనం, అర్థం కాదని చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ పేర్కొన్నారు జైపూర్ మండల నాయకులతో కలిసి సుందిల్ల బ్యారేజ్ ను సందర్శించిన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ యొక్క మూడు బ్యారేజీలు, రిజర్వాయర్లు, సబ్ స్టేషన్లు, పంపు హౌజ్ లు, సొరంగాలు అన్ని బాగానే ఉన్నాయని కేవలం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పైన బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం పై తప్పుడు ఆరోపణలు చేయడం మానేసి వెంటనే కుంగిన రెండు ఫిల్లర్స్ కు మరమత్తులు చేయించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అటు సాగు నీరుకు ఇటు తాగు నీరుకు సమైక్య రాష్ట్రంలో మన తెలంగాణ ప్రజలు ఎంత కష్టపడ్డారో మళ్ళీ ఈ స్కాంగ్రెస్ పరిపాలనలో, చంద్రబాబు శిష్యుడు ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి పరిపాలనలో అరిగోస పడుతున్నారని అనడంలో ఎలాంటి సందేహం లేదని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రిక్కుల మధుకర్ రెడ్డి,అరవింద్ రావు,మేడి తిరుపతి, ఆర్నె సమ్మయ్య టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బస్తీబాట"లో వెలువడిన సమస్యలకు పరమేశ్వర్ రెడ్డి సహకారంతో చెక్ : నెమలి అనిల్ కుమార్

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లో ఇటీవలే గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో వెలువడిన సమస్యల గూర్చి ఈరోజు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వెంటానే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరగా ఈరోజు కాప్రా ఈ ఈ నాగేందర్ , డి ఈ రూపా ,ఏఈ స్రవంతి ,జలమండలి డి జీ యం సతీష్ , ఎ ఈ సిరాజుద్దీన్ ఓల్డ్ మల్లాపూర్ విలేజ్ లో పర్యటించి సమస్యలను పరిష్కరించే విధంగా రేపే పనులను ప్రారంభించాలని ఆదేశించడంతో బస్తీ వాసులు వర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి ,సూపర్వైసర్ నరేష్ ,శివ ,కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్ ,సురేష్ గౌడ్ ,రఘు ,హరి తదితరులు పాల్గొన్నారు

## ఉచితంగా అందించిన కళ్ళజోళ్ల ను పంపిణీ..

### కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి మరోసారి పరీక్షలు



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 13న మర్రిగూడ మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 900 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 220 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో 171 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. కంటి ఆపరేషన్లు పూర్తయిన వారి కన్ను పనితీరు ఎలా ఉందనే దాని పై ఈరోజు మర్రిగూడ లో డాక్టర్లు మరోసారి కండ్లను పరీక్షించారు. ఆపరేషన్ చేసిన కన్ను పనితీరును కంటిచూపు ను పరిశీలించి సలహాలు సూచనలు అందించారు. అదేవిధంగా వైద్య శిబిరంలో ఆపరేషన్ అవసరం లేకుండా దూరపు చూపు దగ్గర చూపు మరియు దూరపు చూపు సమస్యతో బాధపడుతున్న వారిని ఎంపిక చేసి వారికి కళ్ళజోళ్ళు అందించారు. మర్రిగూడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 245 మంది కి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగాఅందించిన కళ్ళజోళ్ల ను స్థానిక నాయకులు పంపిణీ చేశారు. రాజ్ గోపాల్ రెడ్డి దయవల్ల ఉచితంగా అందించిన కళ్ళజోడు పెట్టుకొని పేపర్ క్లియర్ గా చదువుతున్నామని, దూరపు చూపు దగ్గర చూపుతో బాధపడుతున్న వ్యక్తులుగౌరవ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాలుగుకాలాలపాటు చల్లగా బతకాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లిమర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య,నామపురం మాజీ సర్పంచ్ కంచుకంట్ల సంపత్,మాజీ సర్పంచ్ జంగిలి రవి,మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడలా ఆల్వాల్ రెడ్డి,మండల నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి,నాగబాండి నర్సింహా సేట్, మేతరీ శంకర్,బడేటి వెంకటేష్, బీమనపల్లి రాములు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని జమ్మిచేడు శ్రీశ్రీశ్రీ జములమ్మ పరశురాముడు స్వామి దేవాలయంలో శ్రీ జమదగ్ని సమేత శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మహాజరైన్నారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు దేవాదాయశాఖ అధికారులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీక రించారు, అనంతరం శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ.. నడిగడ్డ ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారి 5వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవంలో గత సంవత్సర మాదిరిగా అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం సంతోష కరమని,అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం,నడిగడ్డ ప్రాంతంలో రైతులకు సకాలంలో వర్షాలు పండాలి,రైతుల పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రావాలి,రైతు అభివృద్ధి చెందాలి,వ్యాపార వ్యవహార, విద్యా వైద్య రంగాలలో కూడా సి.ఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని. అదేవిధంగా ప్రజ లందరూసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో,నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరినట్లు సరితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మిచేడు సురేష్, డిటిడిసి.నర్సింహులు, భాస్కర్ యాదవ్, జమ్మిచేడు ఆనంద్,నాగరాజు,పాతపాలెం ఆనంద్ గౌడ్,డి.ఆర్.శ్రీధర్, టిఎన్ఆర్ జగదీష్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, వెంకటేష్,బిల్డర్ రామకృష్ణ, చేపల చిన్న,దడవాయి నర్సింహులు తదితరులు ఉన్నారు.

## ఎల్కూర్ మహేష్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండలం, ఎల్కూరు గ్రామంలో నిన్న సాయంత్రం టీ తాగి ఇంటికి వెళుతున్న పౌర హక్కుల సంఘం నాయకుడు మహేష్ పై జరిగిన దాడిని గద్వాల జిల్లా అఖిలపక్ష కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. దాడికి కారణము ఏమైనాప్పటికీ గ్రామాల్లో అది ఎల్కూర్ లాంటి సున్నితమైన గ్రామాల్లో ఇటువంటి దాడి జరగడం శోచనీయం గతంలో అనేక హింసాత్మక సంఘటనలు జరిగిన ఆ గ్రామములో చాలా కాలంగా ప్రశాంత వాతావరణ నెలకొని ఉంది గ్రామంలోని అన్ని కులాలు వర్గాలు కలిసిమెలిసి జీవిస్తున్న ఈ క్రమంలో దాడి చేయడం దారుణం. ఈ దాడి వెనుక మరేమైనా కారణాలు ఉన్నాయో జిల్లా స్థాయి పోలీస్ అధికారుల సమక్షంలో నిష్పక్షపాతమైన విచారణ జరగాలని అసలు కారణాలు వెలికి తీసి ప్రకటించాలని కోరుతున్నాం జిల్లాలోని రాజకీయ పార్టీలు ప్రజాసం ఘాలు దళిత సంఘాలు సామాజిక సంఘాలు ఈ దాడిని తీవ్రంగా ఖండి స్తున్నాయి.

# యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు:

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపనపల్లి వద్ద యూరియా ఎరువుల అక్రమ రవాణా నియంత్రణ కోసం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఏర్పాటుచేసిన ఉన్నత అధికారుల సమావేశంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూచెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఇట్టి చెక్ పోస్ట్ వద్ద గత రెండు రోజుల క్రితం యూరియా ను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని ఓ కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో టాస్క్?ఫోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అదేవిదంగా జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు 24ఐ7 సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది. ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతోపాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు.జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్, ఇతర శాఖ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేత,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా లో మరి ముఖ్యంగా గద్వాల నియోజకవర్గ పరిధిలోని నెలకొన్న సమస్యలపై నేడు మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హను మంతు నా యుడు, నాగర్ దొడ్డి వెంకట్రా ము లు, కురువ పల్లయ్య, విష్ణువ ర్ధన్ రెడ్డి తో కలిసి,గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ గారితో ప్రత్యేక సమావేశమై,వినతి పత్రం సమర్పిం చారు.ఈ సందర్భంగా వినతిపత్రంలో సమర్పించిన అంశాలపై మాజీ మంత్రి మాట్లాడుతూ..జోగుళాంబ గద్వాల జిల్లాకు ఈ సంవత్సరం పంటకు సాగుకు సరిపడే విధంగా కాకుండా గత సంవత్సరం నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ సంవత్సరం వానకా లంనకు 15 వేల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయిం చింది.ఇప్పటి వరకు వివిధ సంస్థల ద్వారా రైతులు 14,500 మెట్రిక్ టన్నులు కొనుగోలుచేసి వినియో గించుకున్నారు.కాని ఇంకా 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అత్యవ సరం.యూరియా లేక రైతులు తల్లడిల్లుతున్నారు.ఈ జిల్లాకు(గద్వాల) రావలసిన యూరియా వాటా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచా రముంది. రైతులు ప్రతి రోజు వ్యవసాయ పనులు వదిలిపెట్టి యూరియా కొరకు పడిగాపులు కాస్తున్నారు. వెంటనే యూరియా రాకపోతే రైతులు నష్టపోయే ప్రమాదముంది. సమైక్య రాష్ట్రంలో చేపట్టిన జూరాల ప్రాజెక్టు నత్తనడక సాగిన సంగతి అందరికి తెలిసిందే.జూరాల ప్రాజెక్టు వద్ద గేట్ల ఇనుపతాళ్ళు తెగిపోవటంతో బి.ఆర్.యస్. పార్టీ పరిశీలించి ప్రభుత్వం దృష్టికి పత్రికల ద్వారా తెసుకెళ్ళి ఇనుప రూప్ లు,రబ్బర్ సీళ్ళు ఇతర సాంకేతిక సామాగ్రి గేట్లకు మార్చాలన్న, వాటిని అమర్చాలన్నా స్టాప్క్ గేటును జలాశయం గేట్ల వెనుక భాగంలో అడ్డుగా పెట్టి ముందు భాగంలో గేట్ల మరమ్మతులు చేయాలని కోరగా అందుకు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డ గారు పరిశీలన చేసి ఇందుకు కావలసిన ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించినారు. అయితే అధికారులు వీటి మరమ్మతు కొరకు దాదాపు 4 కోట్ల రూపాయలు అవసరమని ప్రతిపాదనలు పంపించి రెండు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు. ఏ విషయాలలో ప్రభుత్వంతో మాట్లాడి యూరియా కొరత లేకుండా,జూరాల గేట్ల మరమ్మత్తు,సంగాల రిజర్వాయర్ ను నీటితో నింపి తాటికుంట రిజర్వాయర్ సామర్థ్యం మేరకు నీటిని నింపి,నెట్టెంపాడు పథకంలోని 99,100 ప్యాకెజిలను చేపట్టకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యములో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు, నాగర్ దొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య, పటేల్ విష్ణు వర్ధన్ రెడ్డి, చక్రధర్ రావు, మోనేష్,పటేల్ జనార్ధన్ రెడ్డి,గంజిపేట రాజు,వెంకటేష్ నాయుడు,వెంకటేశ్వర రెడ్డి, డి.శేఖర్ నాయుడు,రాయపురం వీరేష్,జాంపల్లి భరత్ సింహారెడ్డి,ఎండీ.మాజ్,రజిని బాబు,గొనుపాడు రాము,చాకలి శ్రీనివాసులు,నరసింహులు మరియుపార్టీనాయకులు,కార్యకర్తలు,యూత్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు19//హత్నూర మండల కేంద్రంలోని సాగర్ రావు ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారంతో హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి ఫామ్ హౌస్ పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 14 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి లక్షా ఎనభై వేల ఆరువందల రూపాయల నగదు 13 సెల్ ఫోన్లు ఒక బైకు నూటా నాలుగు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.అదుపులోకి తీసుకున్న 14 మందియాదుళ్ళ,మహేందర్,మల్లేష్,హనుమంతు,వెంకట్ రెడ్డి ,ఉపేందర్, ఖాసిం,గోపాల్ ,సతీష్,రాములు,రాజేందర్ ,నరేష్ ,లక్ష్మణ్ ,నరేష్ ల పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు



## దుబ్బ చెరువు గండిని పూడ్చిన గ్రామస్తులు

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు19//హత్నూర మండలం చిక్ మద్దూర్ గ్రామంలోని దుబ్బ చెరువు కు తుం దగ్గర (బుగ్గ)గండి పడడంతో గ్రామస్తులు అప్రమత్తమై అధికారులకు సమాచారం అందజేశారు.అధికారులు రావడానికి ఆలస్యం కావడంతో గ్రామస్తులు ముందుకై జేసీబీ ట్రాక్టర్ల సహాయంతో గండిని పూడ్చారు.వెంటనే అధికారులు అక్కడికి చేరుకుని పూడ్చిన గండిని పరిశీలించారు.ఇటీవల దుబ్బ చెరువు తుం కట్టడానికి టెండర్ పూర్తయిందని,సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కట్టలేకపోయాడని తహసీల్దార్ పర్వీన్ షేక్ పేర్కొన్నారు.త్వరలోనే చెరువు తుం నిర్మాణం చేపట్టాలని ఆమె సదరు కాంట్రాక్టర్ కు ఆదేశించారు.అదేవిధంగా నీటి పారుదల శాఖ అధికారులకు చెరువు శిఖం విస్తీర్ణం నిర్ధారించి కబ్జాకు గురి కాకుండా చూడాలని అధికారులకు సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మాండ్లపల్లి కళ్యాణ మండపంలో మంగళవారం టి యు జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో కేసులకు, పోలీసు తూటాలకు భయపడకుండా రాష్ట్రం ఏర్పాటు సాధన ధ్యేయంగా ఉద్యమంలో పాల్గొన్నామని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం, నాలుగు గదుల ఇండ్ల నిర్మాణం, 30 వేల పెన్షన్ సౌకర్యం కల్పించి, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రన్న ప్రసాద్, క్రిస్టఫర్, బి, లావణ్య, వైస్ ప్రెసిడెంట్ లు అంజలి కుమారి, హరి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జా రెడ్డి, సలహాదారులు శంకర్ రావు, తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర అధ్యక్షులు లారా, కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూసుఫ్, రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కపాక కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి జటంగి సౌనయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన గంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిగుజ్జ రామచంద్రయ్య, టియు జేఏసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గోనే విజయ, ఖమ్మం పాటి లక్ష్మమ్మ, తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక జిల్లా అధ్యక్షురాలు తండు దేవిక, జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల ఉమా, పట్టణ అధ్యక్షురాలు బంటు ఎల్లమ్మ, ప్రధాన కార్యదర్శి సుజాత, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె సయ్యద్, చిత్తలూరి లింగయ్య, దుబ్బ రమేష్, 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మినారాయణ, తన్నీరు వాసుదేవ్, బుద్ధ సత్యనారాయణ, చామకూరి నరసయ్య, అబ్దుల్ కరీం, మాదా శ్రీనివాసరావు, ఓగిరాల సుజి, రాములన్న, జి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న రాజనాల శ్రీహరి



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు నియోజకవర్గంలో భాగంగా పలు శుభకార్యాలలో పాల్గొని అభినందనలు తెలిపిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.ఈ కార్యక్రమంలో నాగవెల్లి సుమన్,కుమ్మరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజాగొంతుక. కామారెడ్డి/మాచారెడ్డి.ప్రతినిధి. కరుణాకర్ మాచరెడ్డి మండలం:ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో విస్తారంగా కామారెడ్డి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మాచరెడ్డి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ అజ్జుబాయ్ అన్నారు, మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత రెండు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు,చేరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తున్న క్రమంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మత్స్యకారులు చేపల వేటకు వెళ్ల వద్దని రైతులు పొలాల్లోని విద్యుత్ స్తంభాలను మోటార్లను తాక వద్ధని తడి స్తంభాలను మోటార్లను తాకడం వలన విద్యుత్ షాక్ కు గురియ్యే అవకాశాలు చాల ఉంటాయని ఆయన పేర్కొన్నారు,రాబోయే రెండు రోజుల్లో బారి వర్షం సూచన ఉన్నందున మాచరెడ్డి మండల వివిధ గ్రామాల ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో భవనాలలో ఉండవద్దని తక్షణ సహాయం కోరకు ఉన్నత అదికారులకు సమాచారం చేరవేస్తే వారు సహాయక చర్యలు చేపడతారని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా పట్టణ మండల ప్రజలు అవసరమైతె తప్ప వర్షంలో బయటకు రావద్దని తగు జాగ్రత్తలు తీసుకోని అప్రమత్తంగా ఉండాలని కోరారు ముఖ్యంగా పశువులను కరెంటు స్తంభాలకు ట్రాన్స్ ఫార్మర్ లకు దూరంగా కట్టివేయాలని రైతులు పోలాల వద్దకు వేళ్లేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అజ్జుబాయ్ తెలిపారు

## ఆశాలకు వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించాలి



సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

బాలానగర్ ఆగస్టు 19 ( ప్రజా గొంతుక )రాష్టంలో ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి. ఆగస్టు నెల పారితోషికాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలి., వేతనం రూ.18,000/-లు,2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికే అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామని,గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశామని సమస్యల పరిష్కారం కోసం కోరి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారుని వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బాలానగర్ పిఎచ్సి మెడికల్ ఆఫీసర్ పద్మజ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అనిత, సబియా, విజయలక్ష్మి, వినోద, మంజుల, అఖిల, సుమలత, రాజేశ్వరి, ధనలక్ష్మి, మేకల మౌనిక, కుమారి, రవళి, సుశీల ,లలిత, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):రాష్ట్ర అటవీ,దేవదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్భంగా వరంగల్ చౌరస్తా లోని మహేశ్వరి గార్డెన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నిత్యావసరాల సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యెలుగం శివ కుమార్ మరియు తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 20 ఆగస్టు 2025

# ఆశా వర్కర్ల యూనియన్ ధర్నా.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియుఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కి ఆశల 18 డిమాండ్లతో వినతి పత్రం డాక్టర్.అరుణతార మేడానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడుతూ, ఆశాలకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలని సకాలంలో ఫిక్స్ వేతనం 18000 ఇతర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు నేటికీ జులై నెల పారితోష్ కాలు రాలేదు నేటికీ పారితోషకాలు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు అనే ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారు. గతంలో ఉన్నంత అధికారులు ఆశా వర్కర్ల పారితోష్కాలను ప్రతినెల ముగింపు 30వ తేదీ లోపు చెల్లించేవారు కానీ ఇప్పుడు ఆశా వర్కర్లకు గతంలో చెల్లించినట్లు సకాలంలో రావడం లేదు దానికి అనుగుణంగా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు పీహెచ్సీ ముందు ధర్నా చేయడం జరిగింది .2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్ నిరవధిక సమ్మె చేశారు సమ్మె సందర్భంగా ఆనాటి.ఉన్నతాధికారులు ఆశ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చల్లో ఇచ్చిన అన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికీ అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం ఆశా వాళ్లకు ఇచ్చిన హామీలను పాటు అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పిలుస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశాను. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్వోజ్ రామలింగాచారి,సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత , ఎస్కే సైదాబీ,ఏర్పుల పద్మ ,పందుల పద్మ, భీమనపల్లి అరుణ, మెండు విజయమ్మ, వారాల శోభ, అందుగుల యాదమ్మ, దామర యాదమ్మ,కె సునీత ,మంజుల, దుర్గమ్మ ,సవిత, ఏర్కొండ రాఘవేంద్ర, జాజాల అనిత.తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంచిర్యాల లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పొలిటికల్ బీసీ జేఏసీ నాయకులతో సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణానికి బుధవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మంచిర్యాల లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమావేశానికి హాజరుకానున్నారు ఉదయం 11:30 నిమిషాలకు ఇందారం %ఠ% రోడ్ చేరుకుంటారు. ఎక్స్‌రోడ్ నుండి మంచిర్యాల్ బైపాస్ రోడ్ లో గల అమరవీరుల స్తూపం వద్దకు 12 గంటలకు అమరులకు నివాళులు అర్పించిన తర్వాత ఐబి చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేస్తారు. 100 ఫీట్ల రోడ్డులో గల లయన్స్ క్లబ్ లో బీసీ జేఏసీ నాయకులతో మీటింగ్ కు హాజరవుతారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణలో బీసీల రాజ్యాధికారం కోసం పొలిటికల్ సమావేశంలో చర్చించనున్నారని బీసీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వలిగొండ ఆగస్టు 19 ప్రజా గొంతుక ప్రతినిధి. వలిగొండ మండలంలో ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వలిగొండ తహసిల్దార్ దశరథ అన్నారు, తహసిల్దార్ దశరథ మాట్లాడుతూ గత రెండు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు,చేరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్న క్రమంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మత్స్యకారులు చేపల వేటకు వెళ్ల వద్దని రైతులు పొలాల్లోని విద్యుత్ స్తంభాలను మోటార్లను తాక వద్దని తడి స్తంభాలను మోటార్లను తాకడం వలన విద్యుత్ షాక్ కు గురియ్యే అవకాశాలు చాల ఉంటాయని ఆయన పేర్కొన్నారు,రాబోయే రెండు రోజుల్లో బారి వర్షం సూచన ఉన్నందున మండల వివిధ గ్రామాల ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో భవనాలలో ఉండవద్దని తక్షణ సహాయం కోరకు ఉన్నత అధికారులకు సమాచారం చేరవేస్తే వారు సహాయక చర్యలు చేపడతారని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా పట్టణ మండల ప్రజలు అవసరమైతె తప్ప వర్షంలో బయటకు రావద్దని తగు జాగ్రత్తలు తీసుకోని అప్రమత్తంగా ఉండాలని కోరారు ముఖ్యంగా పశువులను కరెంటు స్తంభాలకు ట్రాన్స్ ఫార్మర్ లకు దూరంగా కట్టివేయాలని రైతులు పోలాల వద్దకు వేళ్లేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాసిల్దార్ తెలిపారు

# "కళకు గౌరవం రెండు అవార్డులతో మెరిసిన ఇరుకుల్ల వీరేశం"




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఒక యువకుడిలో సరదాగా ప్రారంభమైన ఫోటోగ్రఫీ హాబి సొంత నైపుణ్యంతో ప్రొఫెషనల్ గా మారి జీవనాధారంగా నిలిచింది. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీని హాబీగా ప్రారంభించి స్వంత నైపుణ్యంతో అనేక సుందర ఛాయాచిత్రాలను సృష్టించి వివిధ్ ఫోటోగ్రఫీ పోటీలకు పంపించి ఎన్నో అవార్డులను గెలుచుకున్నాడు. అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డులను సైతం కైవసం చేసుకున్నారు.2022 లో ఎన్ ప్రింట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ (ప్రింట్ అండ్ డిజిటల్) వారు అంతర్జాతీయంగా ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించగా ఇందులో 27 దేశాలు పాల్గొన్నాయి. భారతదేశం తరపున ఈ పోటీలో ఆన్ లైన్ లో పాల్గొన్న ఇరుకుల్ల వీరేశం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో ప్రింట్ కలర్ విభాగంలో 8 అవార్డులను సాధించారు. 2016 సంవత్సరం నుండి ప్రతి ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏదో ఒక అవార్డును సాధించారు.ఫోటోగ్రఫీని ప్రాణంగా భావించే వీరేశం, గిరిజనుల అందాలను చిత్రీకరించడానికి అరకులోయ, ఒడిస్సా, వినాయక నిమజ్జనం దృశ్యాల కోసం మహారాష్ట్ర, హిమాలయాల సౌందర్యం ఒడిసి పట్టడానికి జమ్మూ కాశ్మీర్ లాంటి వైవిద్య భరితమైన ఎన్నో ప్రాంతాలను సొంత డబ్బులు వెచ్చించి అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి పర్యటించారు. అక్కడి అందాలను తన కెమెరాల్లో బంధించి ఎన్నో విలువైన ఛాయాచిత్రాలను ఆవిష్కరించారు.





ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐ అండ్ పిఆర్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇరుకుల్ల వీరేశం కు కేటగిరి రాజీవ్ యువ వికాసంలో తృతీయ బహుమతి మరియు కేటగిరి రైతు భరోసా లో కన్సోలేషన్ బహుమతి లభించాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు సంక్షేమ పథకాల పైన తీసిన ఛాయా చిత్రాలకు గాను పోటీ నిర్వహించగా అందులో రాజీవ్ యువ వికాసం ఫోటోకు తృథియ బహుమతి %ఛ% రైతు భరోసా ఫోటోలు ఎంపిక చేశారు. ఈ బహుమతిని మంగళవారం హైదరాబాదులోని గ్రీన్లాండ్స్ గ్రీన్ పార్క్ హెూటల్ లో సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సిహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వీరేశం అవార్డు అందుకున్నారు. గ్రామీణ నేపథ్యం కలిగిన వీరేశం.. సునిశిత దృష్టితో ప్రకృతి అందాలు, గిరిజన జీవితాలు, సంస్కృతి సంప్రదాయాలు పరిశీలించి తన కెమెరాలతో బంధించి చూపర్లను సమ్మోహిత పరుస్తున్నాడు.అతని ప్రతిభకు లభిస్తున్న పురస్కారాల పట్ల ఫోటోగ్రఫీ అభిమానులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు



ప్రజా గొంతుక న్యూస్ 19 08 2025మెదక్ జిల్లా వెల్దుర్తిమండలంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతులు వ్యవసా యం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కాని రైతులకు మాత్రం సమయానికి యూరియా అందకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే మండలానికి 765 వందల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది, 115 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిందిగా అధికారులు వెల్లడిస్తున్నారు. మండలంలో ఏ ఒక్క ఫర్టిలైజర్ షాపుల్లో కానీ , సొసైటీ లోకాన్ని యూరియా లేకపోవడంతో రైతులు పంటలు ఎలా పండిస్తామని వ్యవసాయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండలానికి రావాల్సిన యూరియా సరఫరాలో వ్యవసాయ అధికారులు రైతులకు అందించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఆధార్ కార్డు పై రెండు యూరియా బస్తా ఇచ్చి బయటికి నెట్టేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన యూరియా పక్కదారిన పడుతుందని రైతులు బహిరంగ ఆరోపణ చేస్తున్నారు. ఒకపక్క వర్షాలు పడుతున్న తమ పంటలు సమృద్ధిగా పండుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నా రైతులకు మాత్రం వ్యవసాయ అధికారులు యూరియా సరఫరా చేయడం లేదని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని యూరియా లేకపోవడంతో వ్యవసాయ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుందని పలువురు అంటున్నారు.సమృద్ధిగా వర్షాలు కురుస్తున్న ముందు జాగ్రత్త తీసుకోకపోవడం లో వ్యవసాయ అధికారుల తప్పిదం వల్ల వెల్దుర్తి మాసాయిపేట్మండలానికి చెందిన రైతులకు యూరియా దొరకపోవడం రైతులకు ఒక శాపంగా మారిందన్నారు.

# అంతర్జాతీయఫోటోగ్రఫీ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ.

సజీవ చరిత్రకు ప్రత్యక్ష్య సాక్ష్యం ఫోటో వనపర్తి జిల్లా ( ప్రజా గొంతుక )ఆగస్టు 19చరిత్రను సజీవంగా నిలిపే ప్రత్యక్ష సాక్ష్యం ఫోటో అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఫోటో జర్నలిస్ట్ లతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కేక్ కట్ చేసి ఫోటో జర్నలిస్టులకు శుభాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కోటి అక్షరాలతో చెప్పలేని భావాన్ని,విషయాన్ని ఒక ఫోటో ద్వారా చెప్పవచ్చు అన్నారు.చరిత్రను నమోదు చేయడానికి మన సంస్కృతీ సంప్రదాయాలను ముందుతరాల వారికి తెలుపడానికి ఫోటోలు ఎంతగానో ఉపకరిస్తాయని వివరించారు. తరతరాల భావోద్వేగాలను,కథలను తెలియజేయడానికి ఫోటోగ్రఫీ ఒక శక్తి వంతమైన మాధ్యమమని చెప్పారు.గతకాలపు జ్ఞాపకాలను పదిలంగా అందించే ఫోటోలు తీపి గుర్తులుగా మిగిలి ఉంటాయని ఎస్పీ అన్నారు.ఫోటో జర్నలిజం నిజాన్ని కళ్లెదుట నిలిపే పదునైన ఆయుధం అని ఆయన అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో అన్ని పత్రికల ఫోటో జర్నలిస్టులు రాము, బాలరాజు, నవీన రమేష్, యూసుఫ్, యాదిరెడ్డి, లోకేష్, శ్రీకాంత్, మహేష్ సింగ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మదర్సా పై వెంటనే చర్యలు తీసుకోవాలి - శ్రీరాములు అందెల

సుల్తాన్ పూర్ గ్రామ హిందువులకు అండగా శ్రీరాములు అందెలఏసిపి హామీతో ధర్నాను విరమించుకున్న కాషాయ దళం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 19:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా ను తొలగించాలని సుల్తాన్ పూర్ హిందువులకు అండగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్థానిక హిందువులతో కలిసి ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ గత సంవత్సర కాలంగా అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకి కలెక్టర్ కి కమిషనర్ కి వినతి పత్రాలు అందజేసిన ఆ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి సంబంధం లేని రోహింగ్యాలు మదర్సా లో నివసిస్తున్నారని స్థానికంగా ఉంటున్నటువంటి అనేకమంది హిందువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధర్నా స్థలానికి ఏసిపి జానకిరామ్ రెడ్డి చేరుకొని అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాషాయ శ్రేణులు ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు, వివిధ క్షేత్రాల నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## సరళాసాగర్, రామన్ పాడ్ ప్రాజెక్టులను సందర్శించి సైఫాన్ గేటు ద్వారా, క్రస్ట్ గేటు ద్వారా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు.

వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి అధికారులను ఆదేశించారువనపర్తి జిల్లా (ప్రజా గొంతుక ) ఆగస్టు19 జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు పొంగి పొర్లుతున్నందున ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి అధికారులను ఆదేశించారు.



మంగళవారం కలెక్టర్ సరళాసాగర్, రామన్ పాడ్ ప్రాజెక్టులను సందర్శించి సైఫాన్ గేటు ద్వారా, క్రస్ట్ గేటు ద్వారా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు. సరళాసాగర్ ప్రాజెక్టుకు వరద ఎక్కడి నుండి వస్తుంది, ప్రాజెక్టు నుండి వెళుతున్న నీరు ఎక్కడికి చేరుకుంటుంది, ప్రమాదకర కాజ్ వే లు, కాలువలు ఎక్కడెక్కడ పొంగిపోర్లుతున్నాయి ప్రజలు వాటిని దాటకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అనే వివరాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కాలువలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీస్ సిబ్బందిని పెట్టాలని ఆదేశించారు. వరుసగా ఎడతెరపి లేని వర్షాల కారణంగా మట్టి మిద్దెలు, ప్రహరీలు, శిథిలావస్తలో ఉన్న ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉంటుందని, అలాంటి వాటిని గుర్తించి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల గ్రామాలు, నది పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్.ఈ.చంద్రశేఖర్, ఈ . ఈ. జగన్మోహన్, తహశీల్దార్లు జె.కే. మోహన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ.

ఒకే రోజు రెండు అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఎండీర్ ఫౌండేషన్. మానవత్వమే మా ధర్మం ఎండీర్ ఫౌండేషన్. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరువు ఆగష్టు 19. సమాజ సేవనే ప్రధాన కర్తవ్యంగా భావిస్తూ, యువతలో మానవతా విలువలు పెంపొందించాలనే లక్ష్యంతో ఎండీర్ ఫౌండేషన్ ప్రతిరోజూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఆ క్రమంలో, పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఒక వృద్ధురాలికి కుటుంబ సభ్యుల్లా భావించి అంత్యక్రియలు నిర్వహించగా, మరోవైపు కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న 45 సంవత్సరాల అస్సాం కు చెందిన వ్యక్తి కుటుంబం, పిల్లలు ఉన్నప్పటికీ మద్యానికి బానిసై చివరికి జీవితాన్ని నిర్లక్ష్యం చేసుకుని ఒంటరితనంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి సంబంధించిన వారు ఎవరూ ముందుకు రాకపోవడంతో, ఎండీర్ ఫౌండేషన్ అతనిని కూడా తన కుటుంబ సభ్యుడిగా భావించి అంత్యక్రియలు నిర్వర్తించింది.





## ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈహ్ కార్యక్రమంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి బైక్ ర్యాలీ తీయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఫోటో అనేది ఎల్లప్పుడూ గుర్తుండిపోయేది అలాంటి ఫోటో తీయడం ఫోటోగ్రాఫర్ గొప్పతపనం ప్రతి ఫోటోగ్రాఫర్ కష్టపడి ముందుకు సాగాలని ఆయన ఫోటోగ్రాఫర్లను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం కాటమరాజు గౌడ్. చౌటుప్పల్ మండల అధ్యక్షులు తూర్పునూరి సాయిలు గౌడ్. ప్రధాన కార్యదర్శి సుక్క సామి.సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్. సీనియర్ ఫోటోగ్రాఫర్స్ చింతల గణేష్. మెట్టు రామచంద్రారెడ్డి.భారత మధు. కందగట్ల కృష్ణ.భీమనపల్లి బలరాం. నల్లంకి మహేష్ గౌడ్. రవి.కత్తుల రవి.వరికుప్పల మహేష్.దోర్నాల వాసుదేవ్.వనం రాజేష్.పగిళ్ల మహేష్.నాని.నూనె నవీన్.శివ చారి.కృష్ణ.బొడిగె ప్రభాకర్.సంతోష్.నిఖిల్ చారి తదితరులు ఆ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా రామచంద్ర రావు ఎన్నికైన తరువాత మొదటిసారి వికారాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా కుల్కచర్ల మండలం నుండి ప్రహ్లాద్ రావు ఆశీస్సులతో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో బయలుదేరినారు.ఈ సందర్భంగా ప్రహ్లాదన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అమలు కానీ హామీల ఇచ్చి మోసం చేసిందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో వాటి గురించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడానికి విచ్చేస్తూన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఘనపురం వెంకటయ్య,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిల్లయ్య,దిశా కమిటీ మెంబెర్ జానకి రామ్,బీజేపీ మహిళ మోర్చా ఉపాధ్యాక్షురాలు సౌమ్య రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,విజయ లక్ష్మి,బాలకిష్ట రెడ్డి,చంద్రలింగం,మోనాచారి, బిచ్చన్న,శ్రీనివాస్ గౌడ్,పతాంజలి రమేష్,ప్రధాన కార్యదర్శులు హన్మంతు,నరేష్,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ మహిపాల్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్,సుంకు మల్లేష్ ,బైకాడి వెంకటేష్,రాజు,గాదె మల్లేష్, రవీందర్ రెడ్డి,శ్రీశైలం,విజయేంద్ర రెడ్డి,రామకృష్ణ,రామకృష్ణ,చంద్ర శేఖర్,శేఖర్,అంజి,మల్లేష్,శివ, లక్ష్మణ్,నవీన్,శ్రీకాంత్ పాల్గొన్నారు.






## సీనియర్ ఫోటోగ్రాఫర్స్ ప్రవీణ్ ఉపేందర్ కి సన్మానం

తిరుమలయపాలెం ప్రజా గొంతుక ప్రపంచ ఫోటోగ్రఫీ 186 దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని పిండిప్రోలు ,బీరోలు గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఎల్. ప్రవీణ్ కుమార్ ఆర్.ఉపేందర్ కి మంగళవారం ఖమ్మం నగరంలోని భక్త రామరాజు కళాక్షేత్రంలో జరిగిన ఫోటోగ్రాఫర్ సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ మేయర్ పూనుకోలు నీరజ,26వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వేముల నరసింహారావు, రాష్ట్ర ఎల్.ఈ.డి అసోసియేషన్ అధ్యక్షులు కన్నెగుంట్ల అశోక్, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు వేములూరు నాగరాజు దేవర, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, ప్రధాన కార్యదర్శి పెన్నం కనకారావు, కోశాధికారి నీరుడు తిరుపతిరావు, తిరుమలాయపాలెం మాజీ మండల అధ్యక్షులు రామనబొన నాగరాజు, బోడపాట్ల సతీష్ ,ఆర్ట్ ఫోటోగ్రాఫర్ మొయినుద్దీన్, మండల అధ్యక్ష కార్యదర్శులు బాపు ,శంకర్, ఫోటోగ్రాఫర్స్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రాణానికి తెగించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్ తాంద్ర స్వామి.

(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:19:: చేర్యాల న్యూస్::వారి కుటుంబ కలహాలతో చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను కానిస్టేబుల్ తన ప్రాణాలకు తెగించి కాపాడిన ఘటన మంగళవారం నాడు చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్దచెరువు వద్ద చోటుచేసుకుంది. అక్కడ ఉన్నటువంటి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన వివాహిత 24, వారి కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై మంగళవారం నాడు ఉదయం చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని. చెరువులో పూర్తిగా మునిగిపోతున్న సమయంలో చెరువు కట్టపై ఉదయం వాకింగ్ చేస్తున్న చేర్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ తాంద్ర స్వామి చెరువులో దూకిన మహిళను గమనించి ప్రాణాలతో సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడని అన్నారు. అదేవిధంగా తన ప్రాణాలకు తెగించి మహిళను ప్రాణాలతో కాపాడిన కానిస్టేబుల్ తాంద్ర స్వామిని చేర్యాల సీఐ ఎల్.శ్రీను, ఎస్సై నవీన్ తో పాటు పలువురు పట్టణ పెద్దలు అభినందించారు.

## ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా...

–స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా గొంతుక): జిల్లా ప్రొఫెషనల్ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్ రె గారికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అలాగే అనంతరం యుపిఎస్ రేకులపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నుల ను పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షుడు ఎస్.శేఖర్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ యోబు, చిన్నవీరన్న,రాముడు, గౌసు, పెద్ద రంగస్వామి, గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మెదక్ ఎస్పీ

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 19) ప్రసిద్ధ పుణ్య క్షేత్రం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయాన్ని, వనదుర్గా ప్రాజెక్ట్ వరద పరిసర ప్రాంతాలను మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి పరిశీలించారు. అధికారుల సూచనల మేరకు విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సందీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## డాక్టరేట్ సాధించిన మల్కాపురం జెడ్పి ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భావన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వి నారాయణ ఉస్మానియా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం కుమార్ చేతులమీదుగా డాక్టరేట్ పట్టా అందుకుంటున్న భావన దండు మల్కాపురం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అనలూరి భావన డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వి. నారాయణ, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ ల చేతులమీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. భావన హైదరాబాదులోని ప్రభుత్వ కళాశాలలో బీపీఈడి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంపీఈడీ పూర్తిచేసి 2000 సంవత్సరంలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగంలో చేరారు. తన ఉద్యోగ జీవితంలో ఇప్పటివరకు 50 మంది హై స్కూలు విద్యార్థులను జాతీయస్థాయి, మరో వంద మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. తాను సైతం జాతీయస్థాయి క్రీడా పోటీల్లో, జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించారు. దండు మల్కాపురం జెడ్పి ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తూనే “విద్యార్థులపై ఆటలు ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయి” అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ లక్ష్మీకాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో పరిశోధన పత్రం సమర్పించి డాక్టరేట్ సాధించారు. ఈమె గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ క్రీడాకారిణిగా పురస్కారాన్ని అందుకున్నారు. పీహెచ్డీ సాధించినందుకు సంతోషంగా ఉందని భావన తెలిపారు. తాను చిన్నతనం నుంచి క్రీడల్లో ఆసక్తి చూపించేదాన్ని, వేల మంది విద్యార్థులకు క్రీడల్లో శిక్షణను ఇచ్చానని భావన తెలిపారు. విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తన భర్త నారాయణ సహకారం, ప్రోత్సాహంతో తాను మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తానని చెప్పారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 20 ఆగస్టు 2025

# బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు వనపర్తి క్యాంప్ కార్యాలయం

# ముందు రాద్ధాంతం చేయడం సిగ్గుచేటు




వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు19ఈనెల 17వ రోజు వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు రాధ వంతు చేయడం సిగ్గుచేటు మీరు ఇష్టానుసారంగా ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పెద్దలను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని మంత్రులను ఎమ్మెల్యేలను ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు దానికి కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ కానీ నాయకులు గాని పార్టీ శ్రేణులు గాని అదే తరహాలో సోషల్ మీడియా వేదికగానే విమర్శన కౌంటర్లు చేస్తున్నారుఇది ప్రజాస్వామ్య బద్ధమైన చర్య కానీ వనపర్తి బి ఆర్ ఎస్ నాయకులు వీళ్లను నాయకులను కంటే గూండాలు అనడం బాగుంటుందేమోఆదివారం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ వారియర్ అంబాటి రమేష్ బిఆర్ఎస్ నాయకులు హైదరాబాదులో ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే అందుకు ఘాటు కౌంటర్ ఇచ్చారు అందుకు అదే సోషల్ మీడియా వేదికగా కౌంటర్ ఇయ్యాల్సిన బి ఆర్ ఎస్ ఏకంగా వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకొని రాద్ధాంతం చేశారుబి అంబటి రమేష్ ను క్యాంపు కార్యాల నుంచి బయటికి పంపించాలని వాడి సంగతేందో చూస్తామంటూ ఇష్టానుసారంగా దుర్భాషలాడారు ఇది కాదు కదా వనపర్తి లోని సంస్కృతి ప్రభుత్వ కార్యాలయమైన క్యాంపు కార్యాలయం వద్దరాద్ధాంతం చేయడం ప్రభుత్వపరమైన విధులకు ఆటం కలిగించడమే కదాగత 10 ఏళ్ల పాలనలో మీరు అరాచక పాలన చేసింది వాస్తవం అందుకే కదా ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపింది అదే పద్ధతి ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో కూడా చేయడం హాస్యాస్పదంనేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన కొనసాగుతుంది ప్రజలందరూ స్వేచ్ఛాగా యదేచ్చగా వారి వారి పనులు చేసుకుంటున్నారు

కేవలం మీరు మీ నాయకులు మాత్రమే పదవులు పోయి ప్రజల్లో ఉనికిని కోల్పోయి ఇలాంటి పనికిమాలిన చర్యలకు పూనుకుంటున్నారు గతంలో పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన శివా యాదవ్ పై పోలీసులతో థర్డ్ డిగ్రీ ప్రయోగించి పైశాచికానందం పొందింది మీరు నేడు మా నాయకుడు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఎంతో శాంతి యుతంగా అభివృద్ధి పైనే దృష్టి సారించారు తప్ప ఇలాంటి పనికిమాలిన పనులకు ఏనాడు ఉసి గొలుపలేదు అది మా నాయకుడి గొప్పతనం సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నాయుకులు తప్పుడు ప్రచారాలు చేస్తుంటే అదే సోషల్ మీడియా వేదికగా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబాటి రమేష్ మీ యొక్క గత చరిత్రను వాస్తవాలను ఎండగడితే అతనిపై దాడి చేయించడం కోసం ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు) కార్యాలయానికి బీఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను పంపడం మరొక సారి మీ నిజస్వరూపాన్ని బయపెట్టుకోవడమే తప్ప అంతకు మించి వేరే లేదు సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి గారిపైన మా ఎమ్మెల్యే మేఘారెడ్డి గారిపైన కాంగ్రెస్ పార్టీ పైన వ్యక్తిగతంగా మీరు పెట్టే పోస్టులకు మేము ఇదే రఖంగా సమాధానం ఇవ్వొచ్చు కానీ మా కాంగ్రెస్ పార్టీ నైజం, ఎమ్మెల్యే నైజం అది కాదు. రాజకీయం అంటే విమర్శలు ప్రతి విమర్శలు సహజమే అంతేకాని ఇలా మీ కార్యకర్తలతో ఎమ్మెల్యే ప్రజా భవన్ పైకి ఒక వ్యక్తి పైకి మూకుమ్మడిగా దాడికి ప్రయత్నించడం సరైన పద్దని కాదు ఇది హేయమైన చర్య!రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల తీరు ఇదే విధంగా కొనసాగుతుంది. ఉదాహరణకి మొన్న మహాన్యూస్పైన, మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్ పైన, ఏ. బి. ఎన్. ఆఫీస్ పైన అలాగే కలెక్టర్ల పైన కూడా ఇవే దాడులు జరుగుతున్నాయి ఆలోచించండి... వ్యక్తిగత దూషనలు ఎవరు చేసిన తప్పే కానీ గతంలో పెద్దలు చిన్నారెడ్డి పైన పరుశ పదజాలంతో మాట్లాడి భౌతిక దాడి చేసింది గుర్తు రావడం లేదా? ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి గారిపైనా అనేక రకాలుగా వ్యక్తిగత దూషనలకు దిగింది మీరు కాదా? అభివృద్ధి కోసం, ప్రభుత్వ పథకాల కోసం ఉద్యోగాల కోసం కొట్లాడితే ఎస్సీ, ఎస్టీ, బీసీలను అమానుషంగా అణచివేసి అక్రమ కేసులు పెట్టి బయటికి రాకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగించింది మీ మంత్రి కాదా మీ పార్టీ కాదా? ఇన్ని చేసిన మేము మీపై భౌతిక దాడులకు ఏనాడూ దిగలేదు. దానికి మా నాయకులు మా పార్టీ వ్యతిరేఖం!

రాజ్యాంగం చట్టం అని మాట్లాడుతున్నారే నాడు 10 ఏళ్ళ పరిపాలనలో రాజ్యాంగం, చట్టం మీకు గుర్తుకురాలేదా? చట్టం అందరికి సమానేమే అని గుర్తుకురాలేదా? తప్పుడు ప్రచారాలు చేస్తారు నిజాలు చెప్తే దాడులకు దిగుతారు? ఇదా మీ నైజం! నిజంగా మీ మనోభావాలు దెబ్బ తీసేవిధంగా పోస్టులు పెడితే కోర్టులున్నాయి చట్టపరంగా ముందుకు వెళ్ళండి. మేము వాటిని విస్మరించడం లేదు అంతేకాని తెలంగాణ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను ప్రేరేపిస్తూ కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అనుసరిస్తున్న మీ యొక్క తీరును యావత్ తెలంగాణ సమాజం గమనిస్తుంది మీ తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు



## సాక్షి సీరియల్ ఫోటో జర్నలిస్టు కు

## ఉత్తమ ఛాయాచిత్రం అవార్డు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:19

ఫోటోగ్రఫీ పితామహులు డాక్టర్ ఎన్ భగవాన్ దాస్ ఐ ఏ ఎస్, ఎఫ్ పి ఎస్ ఏ మరియు శ్రీ బండి రాజన్ బాబు ఎఫ్ ఆర్ పి ఎస్ జ్ఞాపకార్థం ఆగస్ట్ 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2025 సందర్భం గా ఫొటోజెనిక్ ఆర్ట్స్ సర్కిల్ ఆంధ్ర ప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి అనుబంధం గా నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటోలో, సబ్జెక్ట్, కంపోసిషన్, టెక్నికల్, మరియు లైటింగ్ అంశముల ప్రాతిపదికగా ఏర్పాటుచేసిన తెలుగు రాష్ట్రాల పోటీలలో నల్లగొండకు చెందిన సాక్షి సీరియల్ ఫోటో జర్నలిస్టు కంది భజరంగ్ ప్రసాద్ కు ఉత్తమ ఛాయాచిత్రం అవార్డుకు ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి కార్యదర్శి,ఫోటో జనీక్ ఆర్ట్ సర్కిల్ ఫౌండర్ కానాల సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులను త్వరలో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు

## ప్రీ ప్రైమరీ విద్యలో ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టులకై

## దరఖాస్తులకు ఆహ్వానం



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలంలో ఎంపీపీస్ (గర్ల్స్) పొత్కపల్లిలో ఈ విద్యాసంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ విద్య ప్రారంభమవుతున్నందున ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టుల కోసం అర్హత, ఆసక్తి కలిగినవారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా పొత్కపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య ఒక ప్రకటనలో తెలిపారు .కాంట్రాక్టు పద్దతిలో నియామకం జరుగుతుందని ఆయన సూచించారు. ఇన్స్ట్రక్టర్ పోస్టుకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ మరియు ఆయా పోస్టుకు కనీస విద్యార్హత ఏడవ తరగతి అని దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 21 ఆగస్టు వరకు అని తెలిపారు.

## ఆదిమహా విష్ణ దేవాలయంలో

## ఏకాదశి ప్రత్యేక పూజలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఆదిమహావిష్ణు దేవస్థానంలో మంగళవారం ఏకాదశి రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకము మరియు సుదర్శన నారసింహ హెూమము నిర్వహించడం జరిగింది.దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలు,గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.




## కెనాన్ జిరాక్స్ బుక్ సెంటర్ షాప్ ప్రారంభం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణంలోని షాపింగ్ మాల్ ఆపోజిట్ కెనాన్ జిరాక్స్అయిజ లో షాప్ ప్రారంభించడం జరిగింది. ఈ షాప్ లో కలర్ జిరాక్స్,ఫైరల్ బైండింగ్, బుక్స్ మరియు పెన్నులు ఇతర వస్తువులు దొరుకుతా యని షాప్ యాజమాని కె. శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## స్కూల్లో షీ టీం అవగాహన సదస్సు




(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:19నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లో మంగళవారం నాడు ఎస్పీ ఆదేశాల మేరకు మరియు సి ఐ కరుణాకర్ ,ఎస్సై వెంకటేశ్వర్లు, ఆదేశానుసారం స్థానిక అభ్యాస్ స్కూల్లో షీ టీం మిర్యాలగూడ వారు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. షీ టీం పని చేసే విధానం,స్త్రీలు మహిళలు విద్యార్థులు యువతులు ఇంటబైటా వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎలా సహాయం పొందు కోవాలి ఎమర్జెన్సీ లో 100 కాల్ ఎలా యూస్ చేయాలి,ఆన్లైన్ ఫ్రాడ్స్ గేమ్స్ పట్ల యువత తప్పుడు మార్గంలో వెళ్లకుండా మంచి మార్గంలో నడు చుటకు ,,,మరియు,డ్రగ్స్ జోలికి వెళ్లకుండా మైనర్లు డ్రైవింగ్ జోలికి వెళ్లకుండా మొదలు అనేక అంశాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎన్ ప్రభాకర్ మరియు హెచ్ జి రవీందర్, మరియు బీసీ జేఏసీ నాయకులు చేగొండి మురళీ యాదవ్,, అభ్యాస్ స్కూల్ కరస్పాండెంట్ నిరంజన్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది,

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా...

## కందుకూరు ముద్దుబిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డి



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 19:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం ఆకుల మైలారం గ్రామపంచాయతీ పరిధి మాలగూడ గ్రామానికి చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి,... ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ఉపరాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిని అధికారికంగా ప్రకటించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీడియాకు వెల్లడించారు జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం అని తెలియజేశారు మల్లికార్జున కరిగే



మీడియాతో మాట్లాడుతూ.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికవ్వడం హర్షనీయమని సుదర్శన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండలం ఆకుల మైలారం గ్రామపంచాయతీ పరిధి మాలగూడ గ్రామానికి చెందినవారు అని మరియు మాల కూడా పరిధిలో వ్యవసాయ భూమిలో ఇల్లు ఉంది అని తెలియజేస్తూ ప్రస్తుతం బంజారాహిల్స్ లో నివాసం ఉంటున్న సుదర్శన్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుండి న్యాయ విద్య పూర్తి చేసి న్యాయ వృత్తిలో అడుగుపెట్టారు అని తెలియజేశారు 2005లో గుహ హార్ట్ హైకోర్టు న్యాయమూర్తిగా అనంతరం 2007లో సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయ్యారు, 2011లో పదవి విరమణ అనంతరం గోవా రాష్ట్రంలో తొలి లోకాయుక్తగా పనిచేశారని సామాజిక న్యాయం బలహీన వర్గాల హక్కుల పరిరక్షణలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని ప్రోగేసీవ్ జూరెస్టుగా పేరు పొందిన సుదర్శన్ రెడ్డి అని తెలియజేయడం జరిగింది మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కేంద్రంలో అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం జరుగుతుంది మన తెలంగాణ నుండి ముఖ్యంగా.. కందుకూరు మండలం ఆకుల మైలారం మాలగూడ గ్రామానికి చెందిన వ్యక్తి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా... నియమితులైన సందర్భంగా... మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించడం జరిగింది

సుదర్శన్ రెడ్డి... 1946 జూలై 8న ఓ సాధారణమైన రైతు కుటుంబంలో ఆయన జన్మించారు 1971లో హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీలో. లా పూర్తి చేశారు లీడర్ గా పని చేసిన ఆయన 1990లో ఓయూ లీగల్ అడ్వైజర్ గా ఉన్నారు. తమ గ్రామస్తుడు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్నికవ్వడంపై ఆకుల మైలారం మాలగూడ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో సంబరాలు చేసుకోవడం జరుగుతుంది

బుధవారం 20 ఆగస్టు 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గుంపుల లో ఉరి వేసుకొని వ్యక్తి మృతి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన మృతుడు ఊరకొండ లక్ష్మణ్ (40) 8 సంవత్సరాల క్రితం హైదరాబాదులో ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ అయి అనారోగ్యం తో బాధపడుతున్నాడు దీనివలన భార్య విడాకులు ఇచ్చింది అతనికి సంతానం లేదు పోత్కపల్లి పెట్రోల్ బంకు లో నైట్ డ్యూటీ చేసేవాడు మద్యానికి బానిసై ఫిర్యాదురాలు తల్లి ఎందుకు మద్యం తాగుతున్నవని మందలించినది ఫిర్యాదురాలు వంటగదిలో ఉండగా మృతుడు వేరే రూమ్ లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నా డు మృతుడు ఒక సూసైడ్ నోటు కూడా రాసినాడు. మృతుడి తల్లికి ముగ్గురు కుమారులు ఇద్దరు కూతుర్లు సంతానం మృతుడు మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అతని తల్లి ఫిర్యాదురాలు ఊరకొండ మధునమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు.



## గణేష్ మంటపాల నిర్వాహకులతో

# పోలీసుల సమావేశం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం ఆగస్టు 19. రామచంద్రపురం డివిజన్ మెయిన్ రోడ్ వద్ద ఉన్న బాలాజీ గార్డెన్ లో రామచంద్రపురం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం నిర్వాహకులు మరియు అన్ని విభాగ అధికారులతో సమన్వయ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జగన్నాథ్,జిహెచ్ఎంసి ఎస్ఎస్ కేశవులు,డిఈ కృష్ణవేణి,ఫైర్,ఇతర ఇతర ఉన్నతాధికారులతో కలిసి పాల్గొని గణేష్ మండపాల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై,జాగ్రత్తల గురించి వివరించారు మరియు వినాయక నిమజ్జనం కోసం భక్తులు తమ విగ్రహాలను నిమజ్జనానికి తొందరగా నిమజ్జనం చేయాలని సూచించారు.ప్రతి ఒక్క వినాయక మండపం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయక విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని తొందర్గా నిర్వహించాలని అన్నారు.సౌండ్ సిస్టమ్ కానీ,కరెంటు గురించి కానీ ప్రతి ఒక్కరు డిడి కట్టాలి అని,గణేష్ మండపాల వద్ద ప్రతి ఒక్కరి దగ్గర పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా పర్మిషన్ తప్పనిసరిగా ఉండాలి అని సర్కిల్ ఇన్స్పెక్టర్ ,కార్పొరేటర్ చెప్పారు.

## వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతఇచ్చినప్పుడే

# వ్యాధులను అరికట్టవచ్చు



(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:19నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ నగర్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి పర్యటించారు గత సంవత్సరం ఇక్కడి నుండి ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం పరిస్థితులను పరిశీలించేందుకు ఆమె ఏ ఆర్ నగర్ లో పర్యటించారు.అయితే ఈ సంవత్సరం ఏ ఆర్ నగర్ నుండి ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదు. వార్డు లో పరిసరాలతో పాటు, మురికి కాలువలు, ఇండ్లను జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు.ప్రజలు పాటిస్తున్న వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రతను గమనించారు.వార్డు లో ఓపెన్ డ్రైనేజ్ సిస్టం ఉండడం, పరిశుభ్రత లోపించడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఓపెన్ డ్రైనేజీ సిస్టం మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ను ఆదేశించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:19నల్లగొండ జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉన్న మందులు, నమోదైన హై రిస్క్ కేసులు, ప్రసవ కేసుల నమోదు, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల ఈ డి డి కేసులు, క్యాలెండర్ ప్రకారం చికిత్స అందిస్తున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

లైన్ వాడ వార్డులో జనాభా ఎక్కువగా ఉన్నందున ఇక్కడ మరో పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అవసరం ఉంటుందని, అందువల్ల ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు

# స్వామివారిని దర్శించుకున్న ఏసీపీ మధుసూదన్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ శ్రీ ఆదిమహా విష్ణ స్వామీ వారిని దర్శించుకున్న చౌటుప్పల్ ఏసిపి మధుసూధన్ రెడ్డి ఏకాదశి సందర్భంగా దేవాలయాన్ని సందర్శించి స్వామివారు ఆశీస్సులు పొందారు.

## ఓదెల మండలంలో పాఠశాలల

# క్రీడా పండుగలు...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఎస్ జి ఎఫ్ ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఈ సంవత్సరం మండల స్థాయి సెలక్షన్స్ ఈ నెల 22,23,25 వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఓదెల ఎంఈఓ వై. రమేష్ ఎస్ జి ఎఫ్ సెక్రటరీ వేల్పుల హరికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలు కనగర్తి హై స్కూల్ నిర్వహిస్తున్నామని22, శుక్రవారం బాయ్స్ కబడ్డీ ఖో ఖో 23, శనివారం గర్ల్ కబడ్డీ ఖో ఖో 25, సోమవారం బాయ్స్ అండ్ గర్ల్ అథ్లెటిక్స్ మరియు వాలీ బాల్సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు క్రీడల్లో పాల్గొనే విద్యార్థుల అండర్ 14, అండర్ 17 విభాగాలలో సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఆగస్టు 22న జాబ్ మేళా నిర్వహణ...

### జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 22న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ సంస్థలో 120 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, 40 ఫార్మసిస్ట్, 20 కస్టం సేల్స్ అసోసియేట్, 30 స్టాక్ పిక్కింగ్ %డ% ప్యాకింగ్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఫార్మసిస్ట్ పోస్టులకు డిప్లోమా/ డిగ్రీ ఇన్ ఫార్మసీ, కస్టమర్ సేల్స్ అసోసియేట్, ఆడిట్ అసిస్టెంట్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 30 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 22 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392310323, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శ్రావణ మంగళ గౌరీ దేవి వ్రతం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రావణమాసం చివరి మంగళవారం సందర్భంగా మంగళ గౌరీ దేవి వ్రతం ను దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ గౌరీదేవి చిత్రపటమును ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, దేవాలయ అర్చకులు అశోక్ మిశ్రా, కమిటీ సభ్యులు కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ భక్తులు పులిగిల్ల మంగ, యామ ఉమారాణి, ఓరుగంటి కనక రత్నం, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఎల్లంపల్లి రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం లోని ఎల్లంపల్లి రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత? వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రస్తుతం 35 గేట్ల ద్వారా ఎల్లంపల్లి నుంచి దిగువకు వరద విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు.ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టు నుంచి భారీ ఎత్తున వరద వస్తున్నందున ఎల్లంపల్లి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని, ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లు, చేపలు పట్టేవారు రైతులు సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. డ్యాం గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షించారు. నీటి విడుదల అంశాలు రెగ్యులర్ గా ప్రెస్ కు విడుదల చేయాలని కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రామగుండం మండలం లోని ముంపు ప్రాంతం మల్కాపూర్ గ్రామంలో పర్యటించి లోతట్టు ప్రాంతాలలో నీరు ఒకే చోట నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీఈ సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. సత్యనారాయణ, డీఈ బుచ్చి బాబు, శరత్ బాబు,తహసిల్దార్ ఈశ్వర్, ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అధికంగా వాడటం ప్రమాదకరం..

### జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం యూరియా అధికంగా వాడటం ప్రమాదకరమని, యూరియా నిల్వ ఉంచరాదని, ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులకు కొనుగోలు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.యూరియా బస్తాలను ముందస్తుగా కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకుంటే ఎరువు గాలిలో కలసిపోయే స్వభావం వలన దానిలో గల నత్రజని పోషకం అవిరైపోతుందని అట్టి బస్తాలను వాడినప్పుడు మొక్కకు నత్రజని పోషకం సరిగా అందక దిగుబడులు బాగా తగ్గిపోతాయని అన్నారు 45 కిలోల యూరియా బస్తాలో 20 కిలోల నత్రజని. పోషకం ఉంటుందని, బస్తాలు ముందస్తుగా కొన్ని నిల్వ చేసుకుంటే ఈ 20 కిలోలు నత్రజని పోషకం ఆవిరి అయిపోతాయని అన్నారు.యూరియా బస్తాలు ఇండ్లలో నిల్వ చేసుకుంటే గాల్లో కలిసి పోతున్నప్పుడు, ఘాటైన ప్రమాదకరమైన విషవాయువు విడుదలవుతుందని, దీని వలన ముక్కు మంట, జలుబు, దగ్గు, గొంతు నొప్పి ఇతర శ్వాసకోశ వ్యాధులు వస్తాయని అన్నారు. ప్రస్తుత డోసు ఎంత అవసరం ఉందో అంత మేరకే యూరియా కొనుగోలు చేసి వాడుకోవాలని, ముందస్తుగా కొని నిల్వ చేసుకొని డబ్బులు వృథా, మీ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు.యూరియాను ఒకేసారి పెద్ద మొత్తంలో అంటే ఎకరానికి ఒక బస్తా చొప్పున ఒకేసారి వేస్తే, మొక్క విపరీతంగా ముదిరాకు పచ్చలోకి వచ్చి, చీడ పీడలను ఆకర్షిస్తుందని, పంట కాలం, సాగు ఖర్చు పెరిగిపోతుందని, పూత ఖాతా, పంట దిగుబడి తగ్గిపోతుందని అన్నారు.వరి పొలంలో యూరియా వేసినప్పుడల్లా 15 లేదా 20 కిలోల యూరియాను పొడి ఇసుకలో కలిపి పంటకు సమంగా వేసుకోవాలి. అట్లా 15 రోజులకు ఓసారి చెప్పున 4 దఫాలు వేసుకోవాలని, చివరి దశలో యూరియా తో పాటు ఒక 20 కిలోల పొటాష్ కలిపి వేసుకుంటే సరిపోతుందని అన్నారు.యూరియా పంటకు ఎంత మంచి చేస్తుందో అధికంగా వాడితే అంతకంటే ప్రమాదకరమైందని రైతులు తెలుసు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి

# దేవాలయం కు ఏసీ బహుకరణ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం కు సూర్యాపేట కు చెందిన నిర్వాన్ ఇండస్ట్రీ సబ్బుల కంపెనీ నిర్వాహకులు వై.ఎల్. ఎన్.గౌడ్ మంగళవారం ఏ.సి. బహుకరించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన ఏసీ ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు ఎంతో పురాతనమైన ఆంజనేయస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా నిలుస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరు తాము సంపాదించిన వాటిలో కొంతమేర దానధర్మాలు చేయాలని తెలిపారు. ఏసీ బహుకరించిన వై ఎల్ ఎన్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంది రక్షకులు దరూరి రామానుజ చార్యులు, ధరూరి శ్రీధరాచార్యులు మాజీ కౌన్సిలర్లు కక్కిరేనిశ్రీనివాస్, గండు రమేష్, బాలుగౌడ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..



## మంచిర్యాలలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం కేక్ కట్ చేసిన ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురేకు పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడు అప్పసు రామన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ, మాటల్లో చెప్పలేని మధుర జ్ఞాపకం వేయి మాటలు చెప్పలేని భావన ఫోటో మాత్రమే చెప్తుందని, మన మధుర జ్ఞాపకాలని తదితరులకు అందిస్తుందని, నిత్యజీవితంలో సంఘటనలకు నిలువెత్తు సాక్ష్యం ఒకటేనని తెలిపారు, 50 సంవత్సరాల నిండిన ప్రతి ఫోటోగ్రాఫర్ కు ఆసరా పెన్షన్ ఇవ్వాలని , అదేవిధంగా ఫోటో స్టూడియో కు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్వాస తిరుపతి కోశాధికారి ముక్కర శ్రీనివాస్ మంచాల టౌన్ అధ్యక్షులు అసంపెల్లి రాజబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సత్యనారాయణ మాజీ ప్రధాన కార్యదర్శి దేవి రవీందర్ మాజీ కోశాధికారి సిపతి రవి, విజయ డీజీ ప్రెస్ శ్రీనివాస్ , విశ్వ ల్యాబ్ విజయ్ , పూజ ల్యాబ్ తిరుమల రెడ్డి సీనియర్ ఫోటోగ్రాఫర్ సోమ బాలాజీ, అంగారి మల్లికార్జున్, కల్లేటి రాజు, ఎం .కె రాము, రమణయ్య ఎస్ ఎన్ లచ్చన్న , ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 20 ఆగస్టు 2025

# రామకృష్ణాపూర్ ఫొటో గ్రాఫర్స్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ రామకృష్ణాపూర్ మంగళవారం వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఠాగూరు స్టేడియం లో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో



యూనియన్ సమస్యల పై చర్చించడం జరిగింది..అలాగే యూనియన్ కార్యవర్గం సమయం పూర్తి కావడంతో నూతన కార్యవర్గాన్ని సభ్యుల అభిప్రాయం తో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.యూనియన్ అధ్యక్షులు గా చంద్రగిరి కుమారస్వామి ( సెలెక్ట్ స్టూడియో ), ప్రధాన కార్యదర్శి గా బండి అరుణ్ కుమార్ (కార్తికేయ డిజిటల్ ), కోశాధికారిగా మస్కం స్వామి (శ్రీ చక్ర స్టూడియో ) అనంతరంఫోటోగ్రఫీ డే సందర్భంగా నూతన కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సభ్యు లందరికి శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు గోక శ్రీనివాస్,ఈరవేన రవీందర్, ఎరవెల్లి శ్రీనివాస్, శీలం నాగేందర్, సతిష్, బానేష్, స్వామిగౌడ్, జి. శ్రీనివాస్, సందని, సుభాష్, సాయి సింగ్, శేఖర్, సాయికుమార్,సదానందం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

# లో లెవెల్ బ్రిడ్జీ ల వద్ద నిఘా ఉంచాలి. జిల్లా కలెక్టర్

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ లో లెవెల్ కాజ్ వేలు, బ్రిడ్జిల వద్ద నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ నిజాంసాగర్ మండల కేంద్రం నుండి అచ్చంపేట వెళ్లే దారిలో గల లో లెవెల్ కాజ్వేను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి పరిశీలించారు. వర్షం నీరు బ్రిడ్జి పై నుండి ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో స్థానిక అధికారులు ఏర్పాటుచేసిన భారీకేడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యగా బారికెడ్లను ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను ఆపివేసి ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులను అభినందించి మాట్లాడుతూ వర్షాలు తగ్గి వరద ఉదిరితే తగ్గే వరకు ఇదేవిధంగా అప్రమత్తంగా ఉండి 24 గంటలు నిఘా ఉంచి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎవరిని బ్రిడ్జి దాటనివ్వరాదని సూచించారు. ఇదేవిధంగా మండలంలో ఎక్కడైనా ఇలా బ్రిడ్జిపై నుంచి వాటర్ వెళితే వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, మండల ప్రత్యేక అధికారి ప్రమీల, ఎస్సై శివకుమార్ తదితరులు ఉన్నారు.2 గోల్ బంగ్లా ప్రాంతంలో పర్యటించి టూరిజం కార్పొరేషన్ ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల్లో ఏర్పాటు చేయనున్న ఎకో టూరిజం ప్రాజెక్టుకు కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర మంత్రులతో ఈ ఎకో టూరిజం ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది కాబట్టి ఈ ప్రాంతంలోగల భూమిని చదును చేయాలని టూరిజం కార్పొరేషన్ డిఈ విద్యాసాగర్ ను మూడు ఉన్నాయి ఆదేశించారు3 గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన నిండిన నిజాం సాగర్ ప్రాజెక్టును బాన్సాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మరియు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం పరిశీలించారు. ప్రాజెక్టులోకి 83 వేల క్యూసెక్కుల వరద నీరు రాగా 85 వేల క్యూసెక్కుల వరద నీటిని మంజీరా నదిలోకి 15 వరద గేట్ల ద్వారా వదులుతున్న నీటిని పరిశీలించారు. అలాగే 36 సంవత్సరాల తర్వాత ట్రయల్ రన్ గా నీరు వదిలిన 20 గేట్లను పరిశీలించి ఆయా గేట్లకు అవసరమైతే మరమ్మత్తులు చేయించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీరు ఉన్నది కాబట్టి సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున పోలీస్, రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని, వరద నీటి నిర్వహణకు పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.4 నరసింగరావు పల్లె గ్రామ సమీపంలో ఐకెపి మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ నిర్మించేందుకు స్థలాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్ మై తో కలిసి పరిశీలించి స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని తాసిల్దార్ బిక్షపతిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.



## తెలంగాణ రాష్ట్ర అటవీ,దేవదాయ పర్యావరణ శాఖ

# మంత్రి సురేఖ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు 41 డివిజన్లో మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా శంభునిపేట జంక్షన్ లో కేక్ కటింగ్ మరియు పండ్లు స్వీట్ పంపిణీ జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ పాల్గొని కేక్ కట్,అరటి పండ్లు వృద్ధులకు,మహిళలకు,పిల్లలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మంతెన సునీత,కొండా దంపతుల వీరాభిమాని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్,మహిళా అధ్యక్షురాలు శృతి,మంద ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నర్సింగ్ రావు.పల్లి గ్రామంలో ఎరువు ల గోదాం తనిఖీ చేసిన. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్

మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ నిజాంసాగర్ మండలంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, అచ్చంపేట్ పరిధిలో గల నర్సింగరావు పల్లి ఎరువుల గోదామును వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో యూరియా స్టాక్ ను పరిశీలించారు. 71 యూరియా బస్తాలు గోడౌన్లో నిల్వ ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రైవేటు, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా ఇచ్చేటట్టు చూడాలని, మన జిల్లాకు ప్రభుత్వం సరఫరా చేసిన చేసిన యూరియా మన జిల్లా రైతులకు మాత్రమే అందేటట్టు చూడాలని దానిలో భాగంగా జిల్లా చెక్పోస్టులలో గట్టి భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందే యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ను రైతులు ఉపయోగించేలా రైతులను చైతన్యవంతం చేయాలని అన్నారు. నానో యూరియా రేటు తక్కువ ఉండటంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని నానో యూరియా రవాణాకు అదనంగా రవాణా ఖర్చులు కూడా ఉండవు, డ్రోన్ ద్వారా సులభంగా పిచికారి చేయవచ్చు కాబట్టి యూరియా బస్తాలకు బదులు నానో యూరియా ప్రమోట్ చేయాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సంఘం వారు వారి యొక్క సొసైటీల ముందు ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటన చేస్తూ యూరియా మేనేజ్మెంట్ చేయాలని సూచించారు. రైతు యొక్క పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలని సూచించారు. ప్రైవేట్ షాపుల వద్ద అధికారులు ఉండి యూరియా డిస్ట్రిబ్యూషన్ పర్యవేక్షించాలని అన్నారు. ఎక్కడా సబ్సిడీ యూరియా పక్కదోవ పట్టకుండా అనగా ఇండస్ట్రీస్ కు, గాని ప్లైవుడ్ ఇండస్ట్రీస్ గాని పెయింట్ ఇండస్ట్రీస్ గాని వెళ్లకుండా అధికారులు పరిశ్రమలను సర్ప్రైజ్ విజిట్స్ చేయమని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి , జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్, సహకార సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి తదితరులు ఉన్నారు.



# యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం బాచుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఎగిరి శెట్టి, నరేష్, జన్మదిన సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిమర్యాదపూర్వకంగా కలిసి దీవెనలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాలువాతో సత్కరించి, స్వీట్లు అందజేస్తూ నరేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు.





# రామకృష్ణాపూర్ సి.హెచ్.పి లో మల్టీ డిపార్టుమెంటల్ కమిటీ సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మంగళవారం సింగరేణి సంస్థ సి%డ%ఎం.డీ బలరాం ఆదేశాల తో సింగరేణి వ్యాప్తంగా మల్టీ డిపార్టు మెంటల్ సమావేశాలు రామకృష్ణాపూర్ సి.హెచ్.పి లో ఏరియ ఇన్చార్జి జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్ కమిటీ చైర్మన్ బాలాజీ భగవతి జా (డి.జీ.ఎం ఈ అండ్ ఎం), ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డీ.జీ.ఎం (ఎఫ్ %డ% ఏ), ఎస్. శ్యాంసుందర్ (పర్సనల్ మేనేజర్), కె. కిరణ్ కుమార్, ఎస్.ఇ,( మందమర్రి ఏరియ రామకృష్ణాపూర్ సిహెచ్ పి మొదటి షిఫ్ట్ లో ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించినారు ఈ సమావేశంలో కంపెనీ యొక్క ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, భూగర్భ మరియు ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ ఫైనాన్సు విషయాలను విపులంగా చర్చించారు.అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు మరియు కంపెనీ ముందున్న సవాళ్లను కంపెనీ యొక్క లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, తమ యొక్క పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్య సాధన సులువు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ,సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్,ఎస్.శ్యాంసుందర్ (ఏరియా పర్సనల్ మేనేజర్), బాలాజీ భగవతి జ (డి.జీ.ఎం ఈ %డ% ఎం), ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డీ.జీ.ఎం (ఎఫ్%డ%ఏ), ఉద్యోగులు పాల్గొన్నారు.



# అచ్చంపేట ప్రాథమిక పాఠశాల నిర్మాణం పూర్తి కై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక చొరవ...

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి.కరుణాకర్ జిల్లాలోని నిజాంసాగర్ మండలం అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా మంజూరైన అదనపు తరగతుల యొక్క నిర్మాణం స్లాబ్ వరకు పూర్తి అయి అసంపూర్తిగా ఉండడంతో, 105 మంది విద్యార్థులు ఆరు బయట కూర్చొని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టి కి రావడం జరిగింది.దీంతో జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల అవసరం దృష్ట్యా కనీసం 2 తరగతులు పూర్తి చేయడానికి రూ. 4,00,000/- మంజూరు చేయడం జరిగింది. అలాగే రెండు తరగతి గదులను విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా నాణ్యతతో వేగంగా నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి రాజు ను ఆదేశించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అభయ అంజనేయ స్వామి సన్నిధిలో శ్రీ పాల్ కి సన్మానం

జర్నలిస్టు శ్రీపాల్ కి తంగడపల్లి లో అభయ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఘన సన్మానం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 19:) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం ఆలయం కొరకు కృషిచేసిన వాస్తవం దినపత్రిక జర్నలిస్ట్ శ్రీపాల్ ను ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.



ఈకార్యక్రమంలో తంగడపల్లి మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్, ఎక్స్ మాజీ సర్పంచ్ షాబాద్ రాములు గౌడ్ చంద్రయ్య గౌడ్ గోపాల్ రెడ్డి మల్లవాద రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలవిహార్ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిల్ పంపిణీ కార్యక్రమం

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:19నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్ కాలని లో మహా రాజుల సేవా సంఘం ఆద్వర్యంలో బాలవిహార్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిల్ పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో ఉపాద్యాయులు,వెంకన్న ,ప్రసాద్ రావు, సతీష్,నర్సంహరావు, మరియు మహారాజల సేవాసంఘం అధ్యక్షులు జి.బద్రి,ఉపాధ్యక్షులు కె.పుల్లారావు, కార్యదర్శి ఆర్.వీరబాబు, కోశాధికారి కె.నకుల రావు, మరియు దుర్గయ్య, శివ,లు పాల్గొన్నారు.



# పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:19నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం కుంటిగొర్లగూడెం గ్రామానికి చెందిన కాంసాని రాంబాబు యాదవ్ గుండెపోటు తో మరణించడం జరిగినది ఇట్టి విషయం కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ వారితో పాటు యాదవసంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, గంగుల లింగస్వామి, యాదయ్య,వెంకన్న, నవీన్, వెంకట్ యాదవ్,కోటి,శేఖర్ గౌడ్ గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు





# అమ్మవారి తాంబూలానికి పోటెత్తిన భక్తులు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: శ్రావణమాసం ఆఖరి మంగళవారం కావడంతో దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తాంబూలం అందుకునేందుకు భక్తులు పోటెత్తారు. దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసియున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కి శ్రావణమాసంలో చివరి మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్న మహిళా భక్తులకు అమ్మవారి తాంబూలం గా పసుపు, కుంకుమ, గాజులు, రవికల బట్టలను అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. దీంతో మంగళవారం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా మినీ జాతరను తలపించింది. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న విఘ్నేశ్వర స్వామి, పోతురాజులతోపాటుగా ముత్యాలమ్మ అమ్మవారి చెట్టు వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారి మొక్కుబడులను చెల్లించుకున్నారు. భక్తులు ఇచ్చినటువంటి పట్టు వస్త్రములతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 3000 మంది ముత్తైదువులకు పసుపు కుంకుమలు అందజేయగా 5000 మందికి అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు చుక్క గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ వారు... అమ్మవారిని దర్శించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేశారు.



# 50% రాయితీ పై వ్యవసాయ పనిముట్లు - మండల వ్యవసాయ అధికారి భాస్కర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ( %వాహీూవీ%)లో భాగంగా వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయి అని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో , బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్ , రోటావేటర్, స్ట్రా బేలర్, కేజు వీల్స్, పవర్ టిల్లర్స్ , పవర్ వీడర్, బండ్ ఫార్మర్, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్, బ్రష్ కట్టర్ లాంటి వ్యవసాయ పనిముట్లు చిన్న , సన్నకారు, ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50% రాయితీ పై అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. అవసరం ఉన్నా రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో , ట్రాక్టర్ తో నడిచే పనిముట్ల కి ట్రాక్టర్ ఆర్. సి., కూడిన దరఖాస్తు ఫారం తో వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని సూచించారు. చిన్న, సన్నకారు, ఎస్సీ ఎస్టీ, మహిళా రైతులకు, గతం లో వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా లబ్ది పొందనీ రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. తెలిపారు.





# సతీష్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

## సతీష్ అన్న అంటే అందరికీ ధైర్యమే...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సుమారు మూడు సంవత్సరాల క్రితం సీఎం రిలీఫ్ ఫండ్ కింద పిట్టల మహేశ్వరి కరుణాకర్ అప్లై చేసుకున్న ఫైల్ మంజూరు కాకుండా ప్రభుత్వం మారడంతో డబ్బులు రాకుండా ఈ నిరుపేద కుటుంబానికి ఇబ్బందులకు గురయ్యారని గోపాల్ నగర్ మాజీ సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్ సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించి ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్రెడ్డి కి సమాచారం తెలియజేసి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యేవిధంగా కృషిచేసి, ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఇక డబ్బులు రావుఅనిబాధపడుతున్న సమయంలో మాజీ సర్పంచ్ మధు ప్రసాద్ , గంగం సతీష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక లక్ష,28 వేల రూపాయలు మంజూరు చేయించినందుకు వారికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రపు రమేష్, వద్ది వెంకటయ్య, పేరబోయిన పరశు రాములు, బొమ్మన నర్సింలు, జనార్దన్ శ్రీకాంత్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి తాంబూలానికి పోటెత్తిన భక్తులు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: శ్రావణమాసం ఆఖరి మంగళవారం కావడంతో దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తాంబూలం అందుకునేందుకు భక్తులు పోటెత్తారు. దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసియున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కి శ్రావణమాసంలో చివరి మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్న మహిళా భక్తులకు అమ్మవారి తాంబూలం గా పసుపు, కుంకుమ, గాజులు, రవికల బట్టలను అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. దీంతో మంగళవారం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా మినీ జాతరను తలపించింది. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న విఘ్నేశ్వర స్వామి, పోతురాజులతోపాటుగా ముత్యాలమ్మ అమ్మవారి చెట్టు వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారి మొక్కుబడులను చెల్లించుకున్నారు. భక్తులు ఇచ్చినటువంటి పట్టు వస్త్రములతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 3000 మంది ముత్తైదువులకు పసుపు కుంకుమలు అందజేయగా 5000 మందికి అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు చుక్క గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ వారు... అమ్మవారిని దర్శించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేశారు.





# జిల్లాలో ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 19 )మంగళవారం ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఫోటోగ్రాఫర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్ నుకలెక్టర్ శాలువాతో సన్మానించి మెమెంటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలను సృజనాత్మకతను పదును పెట్టి,ఫోటోలు తీయడంలో దిట్ట ప్రదీప్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రఫీలో నల్లగొండ జిల్లా చెందిన సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది బజరంగ్ ప్రసాద్ జాతీయ గోల్డ్ మెడల్ అవార్డు

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :19ఫోటోగ్రఫీలో నల్లగొండ జిల్లా చెందిన సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది బజరంగ్ ప్రసాద్ జాతీయ గోల్డ్ మెడల్ అవార్డు పొందిన సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఘనంగా సత్కరించారు. ఇప్పటికీ 79 అవార్డులు రావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ హాఫీజ్ ఖాన్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు క్రిస్టఫర్, డాక్టర్ ఏ ఏ ఖాన్, సౌరయ్య, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు

# ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలోనే నిర్వహించాలి



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ కరుణాకర్ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్ ని బలపేతం చేయాలంటే ఫ్రీ ప్రైమరీ స్కూలు పిఎం శ్రీవిద్యను అంగన్వాడి సెంటర్ లోనే కొనసాగించాలని.విద్య బోధన బాధ్యతను అంగన్వాడి టీచర్లకు మరియు హెల్పర్లకు ఇవ్వాలని అలాగే విద్య వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడి టీచర్లకు ఇవ్వాలిని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తోపాటు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బుధవారం అరుణ్ కుమార్ నర్సింలు అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు బాబాయ్ లక్ష్మి సవిత కవిత సునంద సిద్దేశ్వరి సుజాత యాదమ్మ రాణి లక్ష్మి ఇందిరా అలివేలు స్వరూప సురేఖ దేవకర్ణ సుజాత పద్మ హసీనా స్రవంతి శోభ వజ్ర రాజేశ్వరి విజయ రాజలక్ష్మి పుష్ప తదితరులు పాల్గొన్నారు